

నిష్పక్షపాత వార్తల కోసం

21st ANNIVERSARY 2004-2025

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


శనివారం 28-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 284 రూ॥ 6.00


# "కవిత"కు క్లీన్ చిట్!




## కడిగిన ముత్యంలా "కవిత"

## ఆనాడే చెప్పిన "నేటిధాత్రి"




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888




- ఎంతో ధైర్యంగా అందరికంటే ముందే రాసిన "నేటిధాత్రి".
- కక్ష సాధింపులో భాగంగానే "కవిత" అరెస్ట్ అని కూడా ధైర్యంగా రాసిన పత్రిక "నేటిధాత్రి".
- ఎప్పటికైనా కేసు నిలవదని రాసిన "నేటిధాత్రి".
- అక్రమంగా 5 నెలల పాటు కవిత" ను జైలు పాలు చేశారు.
- మూడేళ్ల పాటు"కవిత"ను రాజకీయంగా అణచివేసే కుట్రలు చేసారు.
- వ్యక్తిగతంగా "కవిత"కు అప్రతిష్ట మూటగట్టారు!
- "కవిత" రాజకీయ జీవితాన్ని చిదిమేసే కుట్రకు తెరలేపారు.
- "బీఆర్ఎస్" పార్టీ ఓటమికి కారకులయ్యారు.
- "కవిత" ను అవినీతి పరురాలుగా చిత్రీకరించారు.
- "కవిత" కు అనుకూలంగా నిజ నిజాలు రాస్తే "నేటిధాత్రి" ని దుమ్మెత్తి పోశారు.
- "నేటిధాత్రి"ని కూడా నిందల పాలు చేశారు.
- "కవిత" కు మద్దతుగా వార్తలు రాస్తే అమ్ముడు పోయిన "నేటిధాత్రి" అని కూశారు.
- సోషల్ మీడియాలో "నేటిధాత్రి" ని విపరీతంగా ట్రోల్ చేశారు.
- "కేసీఆర్" కుటుంబాన్ని నమస్తే తెలంగాణా ను మించి జోకుతున్నారని ఏద్దేవా చేశారు.
- "కవిత"పై పెట్టిన అక్రమ కేసులపై నోరు తెరవడానికి "బీఆర్ఎస్" నాయకులు కూడా ముందుకు రాలేదు.

## "నమస్తే తెలంగాణ" కూడా "నేటిధాత్రి" అంత ధైర్యంగా రాయలేదు.

- మొదటినుంచి న్యాయపరమైన అనేక అంశాలతో కూడిన విశ్లేషణలు చేసింది ఒక్క "నేటిధాత్రి" మాత్రమే..
- "కవిత" మీద కేసు అన్యాయమని అక్షర పోరాటం చేసింది కూడా ఒక్క "నేటిధాత్రి" మాత్రమే.

## నిజాన్ని ఆనాడు ధైర్యంగా రాసింది నేటిధాత్రి.. ఇప్పుడు గర్వంగా చెప్పగలుగుతోంది నేటిధాత్రి.

## "బీఆర్ఎస్" నాయకులే నిలబడకపోయిన.. "నేటిధాత్రి" అక్షరం కవిత"కు అండగా నిలబడింది.

- కవిత తరుపున న్యాయం కోసం అక్షర పోరాటం చేసింది.
- అన్యాయాన్ని నేటిధాత్రి అక్షరాలు నిప్పు కణాలై కొట్లాడింది.



హైదరాబాద్, నేటిధాత్రి:


కాలం చాల విచిత్రమైనది. కొన్ని సార్లు క్రూరమైంది. సాఫీగా సాగుతున్న జీవితాలను సుడిగుండాలలోకి తోసేస్తుంది. మాజీ ఎంపి, ఎమ్మెల్సీ దేవనపల్లి కవిత జీవితంలో కల్లోలలం నింపింది. మూడు నాలుగేళ్ల పాటు తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్నాన్నన్ని కష్టాలు తెచ్చిపెట్టింది. జరిగేవన్నీ మంచికని అనిపించేలా ఆఖరుకు తీర్పునిచ్చింది. ఇదంతా ఖర్మ అనుకు నేలా చేసింది. సంబంధం లేని నిందలను గుడి బండలు చేసి నెత్తిన వేస్తుంది. జీవితం అల్లకల్లోలం చేస్తుంది. ఏం జరుగుతుందో అర్ధమయ్యేలోపే జీవితం ఆగమౌతుంది. విమర్శల జడివాన కురుస్తుంది. ఆరోపణల పిడుగులు కురిపిస్తుంది. గుండె ధైర్యం చెదిరిపోయేలా చేస్తుంది. సమజాన్ని కాలమే తప్పుదోవ పట్టిస్తుంది. మళ్లీ అదే కాలమే కొత్త లోకాన్ని చూపిస్తుంది. మేలిమి బంగారం మెరవాలంటే నిప్పుల వానలో తడవాలన్నట్లు, గొప్ప గొప్పవారి జీవితాలకు ఇలాంటి అగ్ని గుండాలు ఎదురొస్తాయంటే ఇదేనేమో...

మిగతా 12వ పేజీలో

# నేటిధాత్రి®

నిర్భయానికి నిర్వచనం నిజస్వరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


Integrity Thy Name

K.kavitha

Station Ghanpur Mla

Full news in 8th page

SCAN QR CODE FOR WEB LINK "WWW.NETIDHATRI.COM


శుక్రవారం 10-03-2023 సంపుటి : 18 సంచిక : 298 పేజీలు : 8 రూ॥ 6.00



# కవిత కడిగిన ముత్యం...

నేటిధాత్రి exclusive

- కవిత లాంటి డైనమిక్ మహిళా లీడర్ ఏ రాష్ట్రంలో లేదు?
- బిజేపి పార్టీలో ఒక్కరు కూడా లేరు?

బిజేపి పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వమే మద్యం అమ్ముతోందా?

కేంద్రం దేశమంతటా మద్య నిషేదం అమలు చేయొచ్చు కదా?

అసెంబ్లీలో తీర్మానం చేసిన పాలసీని స్కామ్ అనొచ్చా?

మంత్రి మండలి స్కామ్‌లపై సంతకాలు చేస్తుందా?

పాలసీ అమలుకాకముందే స్కామ్ అని ఎలా అంటారు?

ఢిల్లీ సర్కారు మద్యం పాలసీని ఉపసంహరించుకున్నది కూడా!

ప్రభుత్వం పాలసీ ఉపసంహరించుకుంటే తప్పు చేసినట్లేనా?

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాల ఉపసంహరణ జరిగింది?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- లిక్కర్ పాలసీ ప్రభుత్వాల నిర్ణయం!
- ఢిల్లీలో వున్న షాపులే 800 పైచిలుకు?
- గతంలో సగం ప్రభుత్వం నిర్వహించేది?

- కేంద్రాన్ని ఎదిరించే శక్తి ఒక్క బిఆర్ఎస్ కే ఉంది?
- కవిత పవర్‌ఫుల్ లీడర్... కేంద్ర రాజకీయాలను ప్రభావితం చేస్తుంది?
- అందుకే బిజేపి భయపడుతోంది?
- కేసులతో బెదిరించాలని చూస్తోంది!
- కేంద్రం తప్పు చేశామని ఒప్పుకున్నట్లేనా?
- బిజేపియేతర ప్రభుత్వాలపై బిజేపి కక్ష?
- బిజేపి పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వమే మద్యం అమ్ముతోందా?
- అసలు ప్రభుత్వమే నేరుగాఆ మద్యం అమ్మకాల షాపుల నిర్వహణ తప్పు?
- కేంద్రం దేశమంతటా మద్య నిషేదం అమలు చేయొచ్చు కదా?
- లిక్కర్ స్కీమే లేదు...స్కామ్ ఎక్కడిది?
- ఢిల్లీ ప్రభుత్వం ఎప్పుడో ఉప సంహరించుకున్నది?
- సగం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో వుండేవి?
- కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తే తప్పులేదా?
- మిగతా 400 షాపులు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం స్కామౌతుందా?
- ఒక్క ఢిల్లీలో నడిచే షాపుల ఆదాయం ఎన్నికలను ప్రభావితం చేసేంత శక్తి వుంటుందా?
- అంతా ఆదాని కోసమే....ఆదాని సమస్య పక్కదారి పట్టించడం కోసమే బిజేపి కుట్ర?
- వేల కోట్ల స్కామ్ చేసిన వారికి ప్రోత్సాహకాలా?
- ఢిల్లీ లిక్కర్ పాలసీలో గుజరాత్ వాళ్లుంటే బిజేపి కక్ష కట్టేదా?
- ఢిల్లీ ప్రభుత్వం చేసిన పాలసీలో కవితకు ఎలా సంబంధం వుంటుంది?
- ప్రభుత్వ విధానాలు ఎక్కడైనా చర్చ లేకుండా జరుగుతాయా?
- ప్రతి వస్తువును పిరం చేసినోళ్లకు,ఢిల్లీ మద్యం పిరమైందా?

## బిజేపికి బిఆర్ఎస్ అంటే భయం పట్టుకున్నది?

## కేంద్రాన్ని ఎదిరించే శక్తి ఒక్క బిఆర్ఎస్ కే ఉంది?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


హైదరాబాద్,నేటిధాత్రి: రాజకీయాల్లో ఎత్తులు, పైఎత్తులు, జిత్తులు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజం. కాని వేదింపులు సరికాదు. అందులోనూ రాజకీయ వేధింపులు అన్నవి ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. ఎందుకంటే కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా సుమారు 5వేలకు పైగా కేసులు నమోదు చేశారు. కాని అందులో తేలినవి కేవలం పదుల సంఖ్యలో మాత్రమే వున్నాయి. అంటే మిగతా కేసులన్నీ రాజకీయ క్షక్ష సాధింపు చర్యలకు పురిగొల్పినవే అన్న స్పష్టమౌతోంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ వుంది. దానికి అనుగుణంగా రాజకీయాలు చేయాలి. అధికారంలోకి రావాలి. అందుకు ప్రజల అభిమానం చూరగొనాలి. అంతే కాని కేంద్రంలో అధికారంలో వున్నామని, రాష్ట్రాల రాజకీయాలను కలుషితం చేస్తాం.... ఆ ప్రభుత్వాలను కూలుస్తాం...దొడ్డి దారిన మేం అధికారంలోకి వస్తాం అనే బిజేపి కుట్ర సరైంది కాదు. రాజకీయ పరిణతికి నష్టం జరగొద్దు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టొద్దు. అసత్యాలు, అర్ధసత్యాలు, విపీరత ప్రచారాల పేరుతో ప్రజల మనోభావాలతో ఆడుకునే రాజకీయాలు అసలే చేయొద్దు. ఇప్పుడు కేంద్రం చేస్తున్నది ఇదే అన్నది దేశంలోని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు తెలుసు. అంతే కాదు దేశంలో అనేక మంది రాజకీయ నాయకుల మీద ఈడి కేసులు నమోదు చేయడం, వారు బిజేపిలో చేరగానే ఆ కేసులను అటకెక్కించడం ఆనవాయితీగా మార్చుకున్నది బిజేపి. తెలంగాణలో కూడా అనేక మంది బిఆర్ఎస్ నాయకుల మీద కూడా ఈడీ కేసులు పెట్టడం చూసిందే... ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ సమన్లు కూడా అదే కోవలోకే చెందుతాయన్నది ఎవరూ కాదనలేని సత్యం .అంతే కాకుండా లిక్కర్ స్కామ్ అన్న పదమే తప్పని, స్కీము లేదు..స్కామ్‌కు అవకాశమేలేదు...ముడుపుల ముచ్చటే లేదు, ఇందంతా బిజేపి రాజకీయ కుట్ర తప్ప మరేం లేదు.


### కల్వకుంట్ల కవిత. ఆమేమీ సామాన్యమైన నాయకురాలు కాదు.

తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన నాయకురాలు. అనేక కేసులు కూడా ఎదుర్కొన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తూ, ఆ జీవితాన్ని వదులకొని వచ్చి, తెలంగాణ కోసం కొట్లాడిన నాయకురాలు. ఆమె తెలంగాణ ఉద్యమంలోకి వచ్చినప్పుడు తెలంగాణ వస్తుందో రాదో తెలియదు. ఆమె పదవులు ఆశించి రాలేదు. కేవలం తెలంగాణ సాధనలో భాగాస్వామ్యం కావాలన్న ఆలోచనతో మాత్రమే వచ్చారు. అలా తెలంగాణ వచ్చి, ఉద్యమంలో పాల్గొన్నవారు బిజేపి లోగాని, కాంగ్రెస్‌లోగాని అలాంటి వారు ఒక్కరైనా వున్నారా? అసలు బిజేపిలో ఆనాడు తెలంగాణ కోసం కొట్లాడిన ఎమ్మెల్యేలు, ఎంపిలే లేరు. కేవలం ఆనాటి యూపిఏ 2 ప్రభుత్వం తెలంగాణ ప్రకటన చేసిన తర్వాతనే బిజేపిలో కొద్దిగా కదలిక వచ్చింది. తెలంగా ప్రకటన వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించగానే, తెలంగాణకోసం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేశాం... కాని ఆనాటి బిజేపి ఎమ్మెల్యేలు రాజీనామా చేయలేదు. ఈనాడు రాజకీయాల కోసం తెలంగాణ సాధన కోసం కొట్లాడిన వారిని రాజకీయంగా వేధించడం అన్నది సరైంది కాదు. కల్వకుంట్ల కవిత తెలంగాణ ఉద్యమం లోకి వచ్చిన సమయంలోనే జాగృతి అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసింది. దాని ద్వారా తెలంగాణలోని అనేక గ్రామాల్లో యువతకు వృత్తినైపుణ్య శిక్షణలు ఇప్పించి, వారి భవిష్యత్తుకు ఒక దారి చూపింది. ఐటి రంగంలో ఉద్యోగార్ధులకు అవసరమైన శిక్షణలు ఇప్పించింది. మరో వైపు బతుకమ్మ ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని మరో లెవల్‌కు తీసుకుపోయింది. సాంస్కృతిక పోరాటాన్ని పూలతో బతుకమ్మ రూపంలో సంస్కృతిని పునరుజ్జీవం కోసం పాటుపడింది. అంతే కాదు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగినన్ని వంటావార్పు కార్యక్రమాలు మరే నాయకుడి ద్వారా జరగలేదు. ఎక్కువగా వాంటా వార్పు కార్యక్రమాలు ఆమె చేతుల మీదుగానే జరగడం విశేషం. ఇలా మహిళలను తెలంగాణ ఉద్యమంలోకి తీసుకొచ్చిన ఘనత కూడా కవితకే దక్కింది. అలాంటి కవిత మీద లిక్కర్ కేసలన్న భూచీ చూపి, ఆమె వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం అన్నది సరైంది కాదు. ఆమె రాజకీయ జీవితానికి ఇబ్బందులకు గురి చేయడాన్ని తెలంగాణ సమాజం హర్షించదు. ఆమె పార్లమెంటు సభ్యురాలుగా ఉత్తమ పార్లమెం టేరియన్ అవార్డు అందుకున్న నాయకురాలు. కవిత లాంటి డైనమిక్ నాయకురాలు దేశంలో ఎక్కడా లేరు. అంతే కాదు బిజేపిలో అలాంటి అలాంటి నాయకురాలు ఒక్కరు కూడ లేదు. దేశ రాజకీయాల మీద పట్టున్న నాయకురాలు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణాలో ప్రగతి శీల పాత్ర పోషిస్తున్నారు. దేశంలో చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో పాస్ అయి ఇప్పటికీ సుమారు 27 ఏడేళ్లు పూర్తవుతోంది. కాని ఇప్పటి వరకు దేశంలో ఏ మహిళా నాయకురాలు ఈ విషయం గురించి మాట్లాడింది లేదు. కేవలం ఒక్క కవిత మాత్రమే మాట్లాడుతూ వస్తోంది. ఆమె ఎంపిగా వున్న సమయంలో అనేక సార్లు ప్రస్తావించింది. ఇప్పుడు జంతర్ మంతర్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టింది. మహిళాభ్యుదయానికి,చైతన్యానికి కవిత అంకితభావం నిదర్శనం. ఒకనాడు తెలంగాణ కోసం, ఇప్పుడు మహిళా బిల్లు కోసం కవిత చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించాల్సిన సమయంలో కేసులు, ఈడీలు, సమన్లు అంటూ సమస్యను పక్కదారి పట్టించి, అసలు విషయం ప్రజల్లోకి పోకుండా బిజేపి అడ్డుకోవడం మహిళా సమాజాన్ని అవమాన పర్చడమే, చిన్న చూపు చూడడమే..వారికి అన్యాయం చేయడమే...మహిళల వాయిస్ లేకుండా చేయడమే? అవుతుంది.


### కొన్ని విషయాలు లోతుగా విశ్లేషించుకోవాలి.

లిక్కర్ పాలసీలపై రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం సహజం. అందులో డిల్లీ ఆప్ సర్కారు ఒక నిర్ణయం తీసుకున్నది. అది తప్పో, ఒప్పో ఆ రాష్ట్రానికి సంబంధించింది. అంతే కాని దానిని ఎక్కడికో ముడిపెట్టి, ఎవరెవరినో జత చేసి, బిజపిని ఎండగుడుతున్న బిఆర్ఎస్‌ను ఎలా దెబ్బతీయాలని చూడడమే ఇందులో అసలు రహస్యం. ఇంత కన్నా ఏమీ లేదు. అంతా బిజేపి ఆడుతున్న డ్రామా... అసలు లిక్కర్ స్కామ్ అంటే ఏమిటి? సహజంగా స్కాములు ఎలా జరుగుతాయన్నది అందరికీ తెలుసు. ప్రభుత్వం ప్రవేశ పెట్టన ఏదైనా పథకంలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేస్తే స్కాం అవుతుంది. లిక్కర్ విషయంలో దానిలో దాపరికం అంటూ ఏమీ వుండదు. ఒక వేళ నకిలీ మద్యం సరఫరా చేస్తే నేరమౌతుంది. స్కాం అవుతుంది. అంతే కాని అసలు ఒక ప్రభుత్వం ప్రకటించిన పాలసీనలో వ్యాపారలు హక్కులు ఎలా స్కాం అవుతుందో బిజేపి నేతలే చెప్పాలి. ముడుపులు తీసుకుంటే స్కామ్ అవుతుంది? మరి అలాంటి ఆధారాలు ఎక్కడా లేవు. ఏ పార్టీ అయినా తాము అధికారంలోకి వచ్చాక కొన్ని కొత్త పాలసీలు తీసుకోవడం, పాత పాలసీలను పక్కన పెట్టడం సహజంగా జరిగిదే...అలాగే డిల్లీ ప్రభుత్వం కూడా గతంలో వున్న మద్యం పాలసీలో మార్పులు తీసుకొచ్చింది. డిల్లీ లో సుమారు 800పైగా మద్యం షాపులు వుంటాయి. వాటిలో సగం అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తే, మరో సగం ప్రైవేటు వ్యాపారులు నిర్వహిస్తుంటారు. దానిలో ఆప్ ప్రభుత్వం మార్పు తీసుకొచ్చి, మొత్తం ప్రైవేటు వ్యాపారులకు ఆ డీలర్ షిఫ్‌లు అందించే పాలసీకి శ్రీకారం చుట్టింది. అందుకోసం అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సుధీర్ఘమైన చర్యలు జరిపింది. అందుకోసం అధికారుల చేత ఒక కమిటీ వేసింది. ఆ అధికారుల కమిటీ నివేదిక మీద మరో ముగ్గురు మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. అందులో కొన్ని సవరణలు చేసింది. ఆ నివేదికపై కూడా అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ సూచించిన సరవణలు కూడా పొందుపర్చి, అప్పుడు డిల్లీ శాసన సభ ఆమోంచింది. ఒక్కొ జోన్‌లో కేవలం 27 షాపులకే అనుమతులు అనే దానికి కూడా అంగీకారం తెలిపారు. ఈ పాలసీ ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.9500 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని ఆప్ ప్రభుత్వం అంచానా వేసింది. 2021 జూన్‌లో క్యాబినేట్ కూడా ఆమోదముద్ర వేసింది. అంతే కాదు షాపుల నిర్వహణ అన్నది డిల్లీ డెవలప్ మెంటు అధారిటీ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందన్న నిబంధన కూడా చేర్చారు. దాంతో 2021 నవంబర్ 17 కాకపోతే దీన్ని అక్కడి ప్రతిపక్షాలు రాజకీయం చేయడంతో ఆప్ సర్కారు ఆ పాలసీని కూడా రద్దు చేశారు. ఇదంతా 2021 ఫిబ్రవరిలో జరిగిన సంఘటన. ఆదానికి చెందిన కంపనీలు బ్యాంకులకు రుణాలు చెల్లించే పరిస్థితుల్లో లేకపోతే వాటిని మాఫీ చేయడం తప్పుకానప్పుడు, ఆప్ సర్కార్ అమ్మకాలు లేని కారణంగా డీలర్లకు రూ.144 కోట్ల ఫీజు మాఫీ చేసిందనేది స్కామ్ అవుతుందా? దేశంలో పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు కరోనా సమయంలో రూ.10లక్షల కోట్ల బకాయిలు చెల్లించలేని కారణంగా వారికి కూడా రుణాలు మాఫీ చేసింది బిజేపి. కేంద్ర ప్రభుత్వం...ఇది తప్పుకాదా? సామాన్యులకు ఇచ్చే రేషన్ సరులకు ఉచితాలౌతాయి? అందరూ వంటకు వాడుకునే సిలెండర్ల ధరలు విపరీతంగా పెరుగుతాయి. విమానాల ఇంధన ధరలు తగ్గుతాయి...పెట్రోల్ డీజెల్ రేట్లు పెరుగుతాయి? వీటిని స్కామ్‌లని ఎందుకు అనకూడదు? ఇలాంటి ప్రశ్నలు బిజేపి మీద ఎన్నో వున్నాయి. అన్నింటి గురించి బిజేపి పెద్దలు పనిపాట లేని ముచ్చట్లు బాగానే చెబుతారు? కాని ఆదాని గురించి వచ్చే సరికి ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడడు...దేశంలో ఏ ఒక్కరికైనా రెండుకు మించి ప్రైవేటు ఎయిర్‌పోర్టులు వుండరాదు? ఇది చట్టం చెప్పే మాట... మరి ఆదానికి ఐదారు ఎయిర్ పోర్టులు ఇవ్వడం స్కామ్ కాదా? ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకాలకు పెట్టడం స్కామ్‌ల కిందకు రాదా? ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత అమ్మకాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం వ్యాపారం చేయదని సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించినప్పుడు, ఆప్ సర్కారు లిక్కర్ వ్యాపారం ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలని అసెంబ్లీ తీర్మాణం చేయడం ఎలా స్కామ్ అవుతుంది? ఇంత చిల్లర రాజీకీయాలుంటాయా? అయితే ఆప్ సర్కార్ ఆ పాలసీని రద్దు చేసి, తన చిత్తశుద్దిని నిరూపించుకున్నది. స్కామ్ జరక్కపోతే ఎందుకు వెనక్కి తీసుకుంటున్నట్లు అని మళ్లీ ప్రశ్నిస్తున్న బిజేపి, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు. మొసలి కన్నీరు కార్చారు? అందులో స్కామ్ లేదా? అన్న ప్రశ్నకు ఇంత వరకు బిజేపి ఎందుకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతోంది. దేశంలో ఇక బిజేపి పని అయిపోయింది. ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలంటే కుయుక్తులు తప్ప, ప్రజల మనసుల్లో బిజేపికి చోటు లేదు. బిఆర్ఎస్‌ను చూసి బిజేపి భయపడుతోంది. పైగా ప్రతిపక్షాలు పుంజుకోవడం చూసి జడుసుకుంటోంది. ఎలాగైనా ప్రతిపక్షాలను వీక్ చేసి, ప్రజల దృష్టి మళ్లించి, కుటిల రాజకీయాలు చేయాలని బిజేపి చూస్తోంది. కాని ప్రజలు అంత అమాయకులు కాదు....సరైన సమయంలో బిజేపికి తగిన బుద్ధి చెబుతారు..




నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES




శుక్రవారం 10-03-2023 సంపుటి : 18 సంచిక : 298 పేజీ : 8 రూ॥ 6.00



# Integrity Thy Name K.kavitha

## Liquor case a drama of BJP?

## BRS the potential force

### Anti BJP governments are targeted

### Is it right to privatise PSUs?

### Just to divert Adani issue

### Common people burdened

Scan QR to hear and read this news in our Netidhatri




Hyderabad, Netidhatri

Having been in politics since the inception of Telangana State, the BRS MLC has never used or influenced as the daughter of chief minister K Chandra Shekhar Rao. She tried to sustain on her own so that her individuality and integrity remain intact. As the cultural representative of Telangana, she has been trying to highlight the core aspects pertaining to Telangana culture and tradition. It is a fact that she has never attracted this kind of malicious propaganda which is aimed at maligning her career and character.

### Liquor case a drama of BJP?

It appears that for the last five months, Delhi liquor scam has become an opportune weapon for BJP to target the Telangana government as well as its leaders. Nobody knows for certain as to what is the scam and what are the issues involved in it. As the liquor policy had already been scrapped by the Delhi government itself, it seems that the BJP is doing much ado about nothing with regard to that dismantled policy. The BJP is trying to bring something out of nothing by implicating BRS senior leader Kavita.

### BRS the potential force:

Ever since the Bharat RashtraSamithi(BRS) is formed, there has been tremendous response to it across the nation. The president of the party and the Chief Minister of Telangana K Chandra Shekhar Rao has brought such a wider political as well as ideological strength to the party thereby making it a potential political force in the ensuing Lok Sabha elections. Now it has become clear the BRS has the nationwide political strength to face BJP at the hustings. It seems that this is the only reason for the BJP leadership to target BRS so that it is morally weakened.

From the very beginning Mrs Kavita has proved her dynamic leadership by undertaking many programmes for the cultural upliftment of Telangana. We cannot find such a dynamic women leader even in BJP. Fearing the political potentiality as well as the dynamism Mrs Kavita has, the BJP has been trying to threaten her with cases. Can we consider or term a policy that has been taken up by an assembly as scam? Even before the policy came into force how can it be termed as scam ? it is also a fact that the Delhi government has withdrawn that policy even before it coming into force. How can we say that the Delhi government did wrong by withdrawing the policy?

In this background it is not out of the context why the central government has withdrawn the agriculture policies. The farmers of north India severely oppose the act and brought force on the government to retreat. Just withdrawing an act does not mean that the government did something wrong.

### Anti BJP governments are targeted:

In order to make the opposition ruled governments to submit to its dictacts, the BJP run central government has been targeting opposition ruled states in a number of ways.

### Is it right to privatise PSUs?

It appears that privatising Public Sector Units has become order of the day. After the BJP government came to power at the national level there has been selling spree of Public Sector Units. Is it not wrong to privatise Public Sector Units? In what way central government's action in this regard is justified?

### Just to divert Adani issue :

Caught in the midst of Adani group issue and also the fallout from the turmoil, the central government has been trying to divert the issue by targeting opposition parties that tried to highlight the issue. Almost all the opposition parties united on the Adani issue. The parties have also projected the investments made by PSUs like LIC, SBI and other banks. It is also a fact that the BJP ruled central government has been promoting crony capitalism. Just to coverup the scams committed by its cronies the BJP government has been targeting opposition parties and even went to the extent of implicating and arresting them.

How can BRS MLC Kavita influence a liquor policy of Delhi government? Just to intimidate her politically and morally she has been targeted in the name of the scam. The allegations against her involvement in the scam are surprising given the fact that she is not at all involved in it. It is nothing but a political vendetta of the BJP government to target a leader who has proved her innocence and integrity. The central government has no time.

### Common people burdened:

From soaps to biscuits and from cooking gas to petrol the prices of which have been hiked so many times. The common people of the country have been burdened and are heavily pained with the increases. The government has no time to relieve the commoner from the price hikes for it is busy with targeting opposition leaders and protecting cronies.



FOLLOW US neti_dhatri · WATCH US Netidhatri TV · FOLLOW US netidhatri · FOLLOW US Netidhatri News



నేటిధాత్రి
నిష్పక్షపాత వార్తల నిజరూపం
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మంగళవారం 14-03-2023 సంపుటి : 18 సంచిక : 301 పేజీలు : 12 రూ॥ 6.00

## సిరిసిల్ల బిడ్డలను విడుదల చేయండి..

**యూఏఈకి మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి**



12లో..

హైదరాబాద్,నేటిధాత్రి:
దుబాయ్‌లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణకు చెందిన ఐదుగురు ప్రవాస భారతీయులను విడుదల చేయాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వానికి

## తెలుగు మట్టివాసనకు దక్కిన గౌరవం ఇది

**ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు**



2లో..

# కవితపై అంత కక్షెందుకు?



**ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావు విశ్లేషణాత్మక కథనం.**

- టి. న్యూస్ ఏం సంకేతాలు పంపుతున్నట్లు?
- నిజా నిజాలు ఎందుకు చెప్పకపోతున్నట్లు?
- దేశమంతా కవితపై కక్ష సాధింపు అన్నది చర్చ జరుగుతోంది?
- కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయకతప్పదని తెలుస్తోంది?
- మరి మీడియా కూడా స్కామ్ చేస్తున్నట్లేనా?
- ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఆదేశాలు కూడా తప్పేనా?
- వ్యాపారమన్నాక మధ్య వర్తులు లేకుండా జరుగుతుందా?
- ఆదాని వ్యాపారంలో ఇతరుల పాత్ర లేదా?

- ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసెలావుతుంది?
- స్కామ్ అనడానికి ఆస్కారమేముంది?
- అయితే గియితే అది ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించినది?
- ఢిల్లీ ప్రభుత్వం స్కీమ్ విరమించుకున్నాక తప్పేకం కక్ష కాక మరేమిటి?
- అది ప్రభుత్వ వ్యాపారం కాదు... కుంభకోణానికి ఆస్కారమే లేదు?
- నష్టపోతే వ్యాపారులకు దెబ్బ?

## సీమాంధ్ర మీడియా అంత విరుచుకుపడుతుంటే నమస్తే తెలంగాణ ఏం చేస్తున్నట్లు?

## టి. న్యూస్ మౌనం దేనికి సంకేతం?

**రాజకీయాలలో ఎన్నికల ప్రచారానికి కూడా మీడియేటర్లు కావాలి? మీడియా కూడా అందరికీ కావాలి?**

**ఇతర మీడియాలు డిబేట్ల మీద డిబేట్లుపెడుతుంటే టి. న్యూస్ ఏం చేస్తున్నట్లు?**

- అనవసరంగా రాష్ట్ర బిజెపి నేతల మాట విని అధిష్టానం అంతర్మధనంలో పడినట్లుంది?
- అందుకే అరవింద్ వాయిస్‌లో మార్పు వచ్చింది?
- బండి వ్యాఖ్యలకు పార్టీకి సంబంధం లేదని అరవింద్ నోట వచ్చింది?
- ఈ సంకేతాలు చాలు కవితపై కక్ష నిజమే! అని చెప్పడానికి?

## మితిమీరిన అక్కసు మీడియా కెందుకు ?

హైదరాబాద్,నేటిధాత్రి:
ఈ తరం రాజకీయాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితది ప్రత్యేక స్థానం. దేశ రాజకీయాల్లో కీలక స్థానం. తెలంగాణ రాజకీయాల్లో విశిష్ట స్థానం. ప్రతిభ, సేవాభావం, రాజకీయం, ప్రగతి పథకం, జాగృతి పదనిర్ధేశం అన్నవి గొప్ప అంశాలు. ఇవన్నీ పునికి పుచ్చుకున్న నాయకురాలు కవిత. ఇప్పుడున్న పరిస్థితుల్లో అలాంటి నాయకురాలు మా పార్టీలో లేదన్న అసూయ, ఆక్రోశం కూడా ఇతర రాజకీయ పార్టీలలో చాలా కాలంగా వుంది. నిరంతరం ప్రజల్లోవుండడం, ప్రజా సమస్యలపై స్పందిచే తత్వం కవితది. అందరికీ తెలిసిందే. కల్వకుంట్ల కవిత లాంటి డైనమిజం వున్న నేత మరే రాష్ట్రంలో లేదు. బిజేపి, కాంగ్రెస్‌పార్టీలో అంతకన్నా లేదు. దాంతో ఆమె నాయకత్వం భవిష్యత్తు తరంలో పెద్ద పెద్ద నాయకులకు కూడా ఇబ్బంది ఎదురయ్యే అవకాశం వుంది. నిజామాబాద్ ఎంపిగా ఆమె చేసిన సేవలను ప్రజలు మర్చిపోయేట్లు చేసి, మభ్యపెట్టిన బిజేపి గెలిచింది. గెలిచిన ఆ మరుక్షణం ఆ పార్టీ మాట మార్చి అభివృద్ధి కుంటుపర్చడాన్ని ప్రజలుకూడా గమనిస్తున్నారు. ఈసారి నిజామాబాద్‌లో బిజేపికి కాలం చెల్లినట్లే..దేశ రాజకీయాల్లో కూడా బిజేపికి గడ్డుకాలమే...అందుకే కల్వకుంట్ల కవిత లాంటి నాయకురాలు బిజేపిలో వుంటే ఆ పార్టీకి తిరుగులేకుండా వుంటుందన్న ఆలోచన కూడా బిజేపి చేసినట్లు కూడా గతంలోనే తేలిపోయింది. బిజేపి ఎన్ని ప్రయత్నాలు చేసినా కవిత బిజేపిలో చేరే అవకాశాలు లేవని తేలిపోయింది. దాంతో నయానో, భయానో బిజేపిలోకి చేర్చుకునే ఎత్తుగడ కూడా బిజేపి చేసిందనేది విధితమే..ఈ సంగతి సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా బిజేపి అరాజకీయ అసలు స్వరూపాన్ని ప్రపంచానికి తెలిపే క్రమంలో వెల్లడించారు. అయినా బిజేపి తన ప్రయత్నాలు ఆపలేదు. ఎంత ప్రయత్నించినా కవిత బిజేపిలోకి వచ్చే అవకాశాలు మృగ్యమైపోవడంతో, ఢిల్లీ మద్యం పాలసీ కేసుతో ఇబ్బందులకు గురిచేయాలని నిర్ణయించారు. ఒక రకంగా చెప్పాలంటే కక్షకట్టారు. బిజేపికి తెలియని విషయం ఏమిటంటే? అందరిలా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ పేరు చెప్పుకొని ఎదిగిన నేత కాదు. కేవలం ముఖ్యమంత్రి కేసిఆర్ పేరు చెప్పుకొని పదవులు పొందిన నేత కాదు. ఆమె స్వయంకృషితో ఎదిగిన నేత. ప్రజల ప్రేమాభిమానాలు చూరగొన్న నేత.

**చాలా మందికి తెలియని విషయమేమిటంటే 2014 ఎన్నికల ముందు వరకు ఆమె టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కూడా కాదు. బిఆర్ఎస్ సానుభూతి పరురాలు మాత్రమే... అయినా ఆమె తెలంగాణ ఉద్యమంలో తాను ప్రత్యేకమైన దారిని ఎంచుకున్నది. తన ప్రత్యేకతను చాటుకున్నది.**

ఒక నాయకురాలుగా చెప్పుకోలేదు. బిఆర్ఎస్ పేరుతో రాజకీయాలు చేయలేదు. అలా అనుకుంటే ఆమె 2009లోనే రాజకీయాలు చేసేది. పదవులు అందిపుచ్చుకునేది. కాని ఆమె జాగృతి అనే స్వచ్ఛంధ సంస్థ ద్వారా యువతకు సేవ చేసింది. వారికి ఉపాధి కల్పనలో మెలుకవలు నేర్పించేందుకు అవసరమైన శిక్షణలు ఇప్పించింది. కొన్ని వేల మందికి ఐటి రంగంలో పోటీ పడేందుకు అవసరమైన శిక్షణలు ఇప్పించింది. ఎంతో మందికి ఆ రోజుల్లో లాప్‌టాప్‌లు కూడా అందించి ప్రోత్సహించింది. మరో వైపు తెలంగాణ ఉద్యమంలో మహిళల తరుపున ఆమె చేసిన ఉద్యమం ఒక చరిత్ర. ఒక నిఘంటువు. ఆ రోజు ఉద్యమంలో ఎక్కడా లేని వాళ్లు కూడా ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ఉద్యమాన్ని నీరుగార్చేందుకు శతవిధాల ప్రయత్నించినవారు కూడా ఇప్పుడు కల్వకుంట్ల కవితను నానా రకాలుగా విమర్శిస్తున్నారు. అయినా ఆమె ఎప్పుడూ చెదరని చిరునవ్వుతో వాటిని వింటూ వదిలేస్తారు. నాటి నుంచి నేటిదాకా ప్రజలకు సేవ చేస్తూనే వున్నారు. ఉద్యమ కాలంలో కూడా ఇలాగే కొంత మంది విమర్శలు చేశారు. అయినా ఆమె అప్పుడు పట్టించుకోలేదు. ఇప్పుడూ పట్టించుకోలేదు. ఆమె చేసిన ఉద్యమం మూలంగా తెలంగాణ యాసను కించపర్చేలా వున్న అనేక సినిమాలను అడ్డుకున్నారు. ఒక దశలో సీమాంధ్ర సినీ పరిశ్రమ శంకర్ తీసిన జై బోలో తెలంగాణ సినిమాకు అడ్డంకులు సృష్టిస్తే, అల్లు అర్జున్ ఆర్యా2, మహేష్‌బాబు సైనికుడు, జూనియర్ ఎన్టీఆర్ అదుర్స్ లాంటి సినిమాలు తెలంగాణలో ఒక్క షో కూడా పడకుండా చేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె పాత్ర ఎంత శక్తివంతమైనదో ఆ ఒక్క సంఘటనతో చూపించారు. మరి ఇప్పుడు మాట్లాడుతున్న వారెవరైనా ఆ పని ఆనాడు చేశారా? అలా తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే ప్రయత్నం చేశారా? కల్వకుంట్ల కవిత సాగించిన తెలంగాణ ఉద్యమ ప్రస్తానంలో అద్భుతమైన కొన్ని వందల సంఘటనలున్నాయి. కాని ఇప్పుడు పదే పదే మాట్లాడుతున్నవారికి చెప్పుకోవడానికి కనీసం ఒక్క ఘటనైనా వుందా? నోరుంది కదా! మాట్లాడుతున్నవారికి కనీసం బిఆర్ఎస్ నేతలు కూడా సరైన కౌంటర్లు ఇవ్వకపోవడం బాధాకరం.

**అసలు ఢిల్లీ లిక్కర్‌ది కేసే కాదు...అసలు అది సమస్యే కాదు...అది ఒక పాలసీలో భాగమైన చర్య...చర్చ...అంత వరకే...**

అయినా ఆ పాలసీ ఎప్పుడో ఢిల్లీ ప్రభుత్వం ఉప సంహరించుకున్నది. ఈ విషయాలు రాష్ట్ర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఇతర సీనియర్ నాయకులకు తెలియదా? బిఆర్ఎస్‌కు దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల యంత్రాంగం వుంది. సమారు 66లక్షల మందికార్యకర్తలున్నారు. కొన్ని వేల మంది క్రియాశీలక నాయకులున్నారు. రాష్ట్ర స్థాయిలో అనేక పదవుల్లో వున్న నాయకులువందల్లో వున్నారు. వీళ్లెవరికీ అసలు ఢిల్లీ లిక్కర్ పాలసీ మీద అవగాహన లేకపోవడం విడ్డూరం. అంతే కాదు ఏడెనమిది నెలలుగా నలుగుతున్న ఈ సమస్యపై కనీసం ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు కూడా పెద్దగా స్పందించకపోవడం బాదాకరం. ఇప్పటికే బిఆర్ఎస్ నాయకులు బిజేపిని ఉతికి ఆరేయాల్సింది. కాని బిఆర్ఎస్ నేతల ఉదాసీనతే బిజేపికి మరింత బలం చేకూరింది. బిజేపి చేసిన అసత్య ప్రచారంలో నిజానిజాలు కూడా తెలుసుకోకుండా బిఆర్ఎస్ నేతలు కూడా లిక్కర్ స్కామ్ నిజమే అని నమ్మడం గమనార్హం. పదవుల కోసం వున్న శ్రద్ద బిఆర్ఎస్‌లో చాలా మందికి పార్టీని కాపాడుకోవడంలో లేదు. పార్టీమీద చిత్త శుద్ధి లేదు. పార్టీ బలోపేతానికి వారు చేస్తున్నదేమీ లేదు. బిఆర్ఎస్‌లో అంతో ఇంతో ఉద్దండులైన నాయకులు, పాలన మీద అవగాహన వున్న సీనియర్ నేతలు కూడా స్పందించకపోవడం విచారకరం. అసలు లిక్కర్ అంశం ఢిల్లీలో అదొక పాలసీ మేటరే గాని, స్కామ్ అనే మాటకే అవకాశం లేదని నేటిధాత్రి చెప్పేదాక బిఆర్ఎస్ నేతలు చాలా మందికి అవగాహన లేకపోవడం మాత్రం శోచనీయం.

**కల్వకుంట్ల కవితకు ఈడీ సమన్లు అనగానే రాజకీయ పార్టీలకన్నా, ఎక్కువగా సీమాంధ్రకు చెంది, తెలుగు తెగులును ముందు పెట్టుకున్న ఓ పార్టీకి మీడియాకు ఎనలేని సంతోషం కలిగినట్లుంది.**

ఇంత కాలం మొసలి కన్నీరు కార్చే మీడియా మొత్తం ఒక్కసారిగా ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబంపై మాట్లాడే అవకాశం దొరికందన్నంతగా అత్యుత్సాహం ప్రదర్శించాయి. డిబేట్ల మీద డిబేట్లు...అసలు ఈడీ కేసులేమిటి? వాటి సెక్షన్‌లేమిటి? వాటి వల్ల ఏం జరగొచ్చు? కవితను అరెస్టు చేస్తే శిక్షేమిటి? నుంచి మొదలు ఇక కవిత అరెస్టు? అయినట్లే అన్నదాకా తీసుకెళ్లాయి? సాయంత్రం ఆరు గడిచినా ఎమ్మెల్సీ కవిత బైటకు రాకపోవడం, ఇక సీమాంధ్ర మీడియా గొట్టాలకు పూర్తి స్థాయి చెప్పింది. ఇక తాము చెప్పిందే జరిగిందన్న సంతోషాన్ని ఒక దశలో వ్యక్తం చేశాయి. ఆ రోజు బాగోతం అంతా ఇంతా కాదు...ఇలా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన కవిత లాంటి నాయకురాలకు అన్యాయం జరిగితే అండగా నిలవాల్సిన మీడియా కూడా వెలికి వేశాలకు తెరతీసింది. ఇప్పటికీ ఆ మీడియాకు గుప్పిట దాగిన కసి చూపిస్తూనే వుంది.

**మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి**

### తెలంగాణ మీడియా ఏం చేస్తున్నట్లు? ప్రభుత్వం ప్రటనలు ఇవ్వడం లేదు?

అంటూ నిత్యం మాట్లాడే తెలంగాణ మీడియా అసలు స్కీమే కాని కేసులో స్కామ్ బూచి చూపి, ఎమ్మెల్సీ కవిత మీద క్షక్ష సాధింపు చర్యలు చేపడుతుంటే ఎందుకో తెలంగాణ మీడియాకు రాయడానికి అక్షరాలు రాలేదు? ఎలక్ట్రానిక్ మీడియా నోరెందుకు పెగల్లేదు? అంతే కాదు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నమస్తే తెలంగాణ, టి. న్యూస్ ఏం చేస్తున్నట్లు అనే ప్రశ్నలు కూడా తెలంగాణ వాదుల నుంచి ఉత్పన్నమౌతున్నాయి. నిజాలేమిటో కూడా చెప్పలేకపోవడం ఏమిటని బిఆర్ఎస్ కార్యకర్తలే ప్రశ్నిస్తున్నారు. కనీసం నేటిధాత్రిలో వచ్చినంత సమాచారంలో కొంత భాగమైనా ఎందుకు రాయలేకపోయారు... టి. న్యూస్‌లో వినిపించలేపోయారని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా కల్వకుంట్ల కవిత రాజీకీయం భవిష్యత్తు దేశ ప్రగతికి, ప్రగతిశీల సమాజానికి ఎంతో అవసరం.

ఆమెకు నేటిధాత్రి పుట్టిన రోజు శుభాకాంక్షలు...

మోడీ,ఈడీకి భయపడేది లేదు..
ప్రజా కోర్టులోనే తేల్చుకుందాం



8లో..

నిష్కర్షయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మొదలైన ఇంటర్ పరీక్షలు
- పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరిక
- నిముషం ఆలస్యం నిబంధన ఖచ్చితంగా అమలు
- గూగుల్‌ను నమ్మి పరీక్షను కోల్పోయిన ఖమ్మం విద్యార్థి




8లో..

గురువారం 16-03-2023 సంపుటి : 18 సంచిక : 303 పేజీలు : 8 రూ॥ 6.00

# మహిళా లోకపు ఆర్తి తెలంగాణ స్ఫూర్తి

# కవిత











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136 , 9908658888

- జాగృతి పేరుతో యువతలో చైతన్యం నింపిన శక్తి కవితది?
- ప్రజల ఆశీస్సులతో ఎంపీగా గెలిచింది.
- ఉన్నత చదువులు చదివి, అమెరికాలో ఉద్యోగం చేసింది.
- అనర్గళంగా ఐదారు బాషలు కవిత మాట్లాడుతుంది?
- కవితలో వున్న ఒక్క క్వాలిటీ అయినా షర్మిలలో వుందా?
- కనీసం వార్డు మెంబరుగా ఒక్కసారైనా షర్మిల గెలిచిందా?
- కవిత గురించి మాట్లాడే నైతిక హక్కు షర్మిలకుందా?
- షర్మిల తెలంగాణ గురించి మాట్లాడడంఅవి వేదాలు వల్లించడమే!
- కల్వకుంట్ల కుటుంబం మీద మాట్లాడితే తెలంగాణ చోటు కాదు కదా? ఒక్క ఓటు పడదు?

## చెట్టు పేరు చెప్పి రాజకీయాల బతుకు షర్మిలది?



### తెలంగాణ మీద షర్మిల మాటలన్నీ మొసలికన్నీళ్లే?

### కల్వకుంట్ల కవిత మీద మాట్లాడే స్థాయి షర్మిలకు వుందా?

### అడుగడుగునా వైఎస్ కుటుంబం ఎప్పటికీ తెలంగాణకు అడ్డంకే!

### షర్మిల తన జీవితంలో సామాజిక సేవ అనే పదం వుందా?

## తెలంగాణ కోసం కొట్లాడిన చరిత్ర కల్వకుంట్ల కవితది?

## వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలపై చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సంచలన వ్యాఖ్యలు.

హైదరాబాద్,నేటిధాత్రి:

రాజన్న బిడ్డని.. జగనన్న బాణాన్ని అని ఇంకా ఎంతకాలం చెప్పుకుంటావు? చెట్టుపేరు చెప్పుకొని ఎంత కాలం రాజకీయాలు చేస్తావు? తెలంగాణకు ఏం చేశావు? తెలంగాణ అంటే ఏం తెలుసు? తెలంగాణలో రాజన్న రాజ్యానికి రూపు లేదు. వైఎస్ అన్న పదానికే తావు లేదు. రాజన్న రాజ్యం. ..జగన్న బాణం అని పాచిపోయిన పాట తప్ప చెప్పుకోవడానికి షర్మిలకు చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఇప్పుడ జగనన్న కూడా షర్మిలను పట్టించు కోవడం లేదు..అది కూడా ఆమే స్వయంగా చెప్పిందే...అందుకే షర్మిలా...ఒట్టి మాటలు కట్టిపెట్టు. తెలంగాణకు ఏనాడైతే వైఎస్ కుటుంబం వ్యతిరేకం అని గుర్తించిందో ఆనాడే తెలంగాణ సమాజం మీ కుటుంబాన్ని ఛీ కొట్టింది. దూరం పెట్టింది. మానుకోటలో రాళ్ల వర్షం కురిపించి, తరిమేసింది. అయినా ఇంకా తెలం గాణ రాజకీయాలు పట్టుకొని షర్మిల వేలాడుతోంది. తెలంగాణ అంటే ఒక ఆత్మాభిమానం.. ఆత్మగౌరవం. అవేవీ లేని వాళ్లకు తెలంగాణ రాజకీయ వేధిక కావాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. తను పుట్టిన రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయలేని, రుణం తీర్చుకోలేని షర్మిల తెలంగాణ కోసం మొసలి కన్నీరు కార్చితే ప్రజలు నమ్ముతారా? కన్న తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు చీర కొనిస్తానంటే నమ్ముతారా? తెలంగాణ కోసం నిలువు కాదు..అడ్డా కాదంటూ ప్రతి క్షణం అడ్డుపడిన వైఎస్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం క్షమిస్తుందా? తెలంగాణ ప్రజలు ఇంకా వంద సంవత్సరాలైనా వైఎస్ కుటుంబాన్ని, షర్మిలను నమ్మరు. అయినా తెలంగాణలో రాజకీయం చేస్తా...గెలిచి ఏలుతా షర్మిల పగటి కలలు కంటా అనుకుంటే ఎవరూ కాదనరు...ఇక్కడ రాజకీయాలు చేస్తా అంటే కూడా ఎవరూ అడ్డుపడడం లేదు. కాని తెలంగాణ అస్థితత్వం మీద, ఉ ద్యమ కారులు మీద, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత మీద షర్మిల ఎలాంటి వ్యాఖ్యలు చేసినా సహించం... అంతో ఇంతో జనానికి వైఎస్ కుటుంబం అనే సానుభూతైనా వుండేది. కాని ఎప్పుడైతే జగన్ పార్లమెంటులో తెలంగాణకు వ్యతిరేకంగా ప్లకార్డు ప్రదర్శించాడో అప్పుడే తెలంగాణ ప్రజల గుండెల్లో షర్మిల కుటుంబం తుడిచిపెట్టుకపోయింది. అయినా ఇంకా ఇక్కడ రాజకీయాల పేరుతో తెలంగాణ ఉద్యమ నాయకురాలు, మాజీ ఎంపి. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో షర్మిల చిల్లర మాటలు, వెకిలి దెప్పిపొడుపులు చేస్తుంటే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు. ముఖ్యంగా తెలంగాణ మహిళలు అసలే ఊరుకోరు. అయినా మా తాతలు నేతులు తాగారు...మా మూతులు వాసన చూడన్నట్లు రాజన్న



పేరు చెప్పుకుంటే పబ్బం గడవని రాజకీయాలు ఎందుకు? అసలు నువ్వేంటో...నీ రాజకీయమేంటో...మహిళా సమాజ చైతన్యంలో నీ పాత్రేమిటో... తెలంగాణకు నువ్వు చేసిన మేలేమిటో ఒక్కటి చెప్పు? చెప్పుకోవడానికి ఏమీ లేనప్పుడే ఇలా చేత్త మాటలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకో..తెలంగాణలో రాజకీయాలు చేసుకో...కాని తెలంగాణ సాధనలో, తెలంగాణ మహిళా ఉద్యమానికి చైతన్య దీపికైన కల్వకుంట్ల కవిత విషయంలో ఇంకొక్క మాట మాట్లాడినా షర్మిలను క్షమించేది లేదు..వదిలిపెట్టేది లేదు...ఇంత కాలం పోనీ..పోనీ అనుకుంటూనే ఓపికతో వుంటున్నాం.. పాదయాత్ర పేరుతో నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై మాట్లాడుతూ, వారి చేత చీవాట్లు పెట్టించుకోవడం షర్మిలకు అలవాటైనట్లుంది. మహిళగా సభ్యత, సంస్కారంతో మాట్లాడాల్సిన విధానం వదిలేసి, ఎమ్మెల్యేలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని షర్మిల చూడడం విడ్డూరం. వెకిలి తనానికి నిదర్శనం. తెలంగాణలో అలాంటి సభ్యత లేని మాటలకు తావులేదు. దుర్భాషలకు చోటు లేదు. వెలికి మాటలను తెలంగాణలో ఉచ్చరించరు. వాటిని తెచ్చి తెలంగాణ రాజకీయాలను, సమాజాన్ని కలుషితం చేయాలని షర్మిల చూస్తోంది. ఇది ఏ తెలంగాణ వాది ఆహ్వానించరు. అంతేకాకుండా మరొక్కసారి కల్వకుంట్ల కవిత గురించి ఒక్క మాట మాట్లాడినా షర్మిలకు తెలంగాణ మహిళా సమాజం తగిన బుద్ధి చెబుతుంది.

### తెలంగాణ కోసం, తెలంగాణ సమా జం కోసం, తెలంగాణ సాధన కోసం కల్వకుంట్ల కవిత అమెరికాలో చేస్తున్న ఉద్యోగం వదులకొని వచ్చింది.

తెలంగాణ పోరాటంలో పాల్గొన్నది. ఎండనక, వాననక ఉద్యమాన్ని సాగించింది. అసలు కల్వకుంట్ల కవిత మీద మాట్లాడే స్థాయ షర్మిలకు వుందా? కవితకు చేసిన త్యాగం, ఆమె చేసిన ఉద్యమం ఒక చరిత్ర. కాని షర్మిలది చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకునే చిల్లర రాజకీయం. అయినా పదేపదే తెలంగాణ మీద విషం చిమ్ముతూ, కల్వకుంట్ల కవిత అక్రమాస్తులంటూ పొద్దస్తమానం లేనిపోని మాటలు మాట్లాడుతోంది. ఇంతకీ షర్మిలకు తెలంగాణలో రాజకీయాలు చేయడానికి డబ్బు ఎక్కడినుంచి వస్తోంది. పాదయాత్రకు అవుతున్న ఖర్చు ఎవరిస్తున్నారు? వైఎస్. రాజశేఖరరెడ్డి పాలన పోయి దాదాపు పద్నాలుగేళ్లవుతుంది. అప్పటి అక్రమ సంపాదన తప్ప షర్మిల రాజకీయాలకు నిధులెక్కడివి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను పీల్చిపిప్పి చేసి, తెలంగాణ భూములు తెగనమ్మి, ఆస్థులు పోగేసుకొని, అక్రమ సంపాదనకు ఎగబడి వెనకేసుకున్న సొమ్ముతో ఇంకా జపం చేస్తున్న షర్మిలకు తెలంగాణలో రాజకీయం చేసే నైతిక హక్కులేదు. రాజ్యాంగపరంగా ఎక్కడైనా రాజకీయం చేయొచ్చు. కాని నైతికత అన్నది ఒకటుంటుంది. అది లేకుంటే రాజకీయాలు కూడా సాధ్యం కాదు...

### కల్వకుంట్ల కవిత ఒక ఉద్యమ నాయకురాలు.. ఉన్నత విద్యావంతురాలు..ఉన్నత ఉద్యోగం చేశారు.

తెలంగాణ ఆశ, ఆశయం, సాధన, ప్రజల ఆర్తి కవితకు తెలుసు. తెలంగాణ స్థితిగతులు తెలుసు. తెలంగాణ గోస తెలుసు. అందుకే ఆమె అమెరికా నుంచి వచ్చిన వెంటనే రాజకీయాలు చేయలేదు. తెలంగాణ సమాజంలో చైతన్యం కోసం, విద్యా వ్యాప్తి కోసం, యువత కోసం, వారికి సాంకేతిక విద్యలో నైపుణ్యం కోసం, వారి ఉన్నతి కోసం జాగృతి అనే స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేసి, ఎంతో మందికి మేలు చేసింది. సేవ చేసింది. సామాజిక బాధ్యతను నిర్వర్తించింది. ఇప్పటికీ కొనసాగిస్తోంది. ఇప్పుడు జాగృతిని దేశమంతా విస్తరించే పనిలో వుంది. తన శక్తి యుక్తులను సమాజ ఉన్నతి కోసం వినియోగిస్తోంది. దేశంలోని యువతకు మేలు చేసే పనిలో వుంది. అదీ కవిత అంటే...ఇందులో షర్మిల ఏ ఒక్క పనైనా చేసిందా? తన జీవితంలో ఏనాడైనా సామాజిక బాధ్యతను నిర్వర్తించిందా? వైఎస్ కాంగ్రెస్‌కు అధికారం తెచ్చారని గొప్పలు చెప్పుకోవడం, తమకు అన్యాయం జరిగిందని సానుభూతి కోసం మొసలి కన్నీరు కార్చడం తప్ప షర్మిల ఏం చేసింది? తెలంగాణలో ఇప్పటి వరకు ఏ ఒక్క విద్యార్థికైనా సాయం చేసిందా? ఏ ఒక్క సామాజిక కార్యక్రమం చేపట్టిందా? ఎంత సేపు రాజకీయం...అధికారం...ఇదే షర్మిల అసలు స్వరూపం...కుటిల స్వభావం..గోతి కాడి నక్క వినయం.

మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,చదవడానికి
క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

### కల్వకుంట్ల కవిత అంటేనే ఒక బ్రాండ్... ఆమె పోరాట యోధురాలు.. .తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించారు...

తెలంగాణ వచ్చాక ప్రజల ఆశీస్సులతో ఎంపిగా గెలిచారు. దేశంలోనే పేరు ప్రఖ్యాతులు సాధించారు. అనేక సందర్భాలలో గొప్ప స్పీకర్‌గా గుర్తింపు పొందరు. విదేశాలకు పార్లమెంటు డెలిగేషన్ వెళ్లినప్పుడు వారికి ప్రాతినిధ్యం వహించే బాధ్యతలు నిర్వర్తించారు. చట్టసభలో మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు పార్లమెంటులో ప్రస్తావన చేశారు...ఇటీవలే డిల్లీలో జంతర్ మంతర్ వేధికగా ధర్నా కూడ నిర్వహించారు. ఇదీ కల్వకుంట్ల కవిత అంటే...మరి షర్మిల అంటే ఏమిటో ఒక్కసారి ఆలోచించుకొని మాట్లాడితే బాగుం టుంది...లేకుంటే తన పరువు తానే తీసుకున్నట్లౌతుంది. మరోసారి నోరేసుకొని కవితపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తెలంగాణ మహిళా సమాజం ఊరుకోదని మాత్రం హెచ్చరిస్తున్నాను..








"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....





## ప్రియ మిత్రుని మాతృమూర్తి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నేటిధాత్రి ఎడిటర్ రాఘవేంద్రరావు




9లో..

నిఖార్సయిన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

## మూడు రోజులు భారీ వర్షాలు..

ఎల్లో అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ



5లో..

శుక్రవారం 17-03-2023 సంపుటి : 18 సంచిక : 304 పేజీలు : 10 రూ॥ 6.00

# మహిళా హక్కులకు విలువ లేదా?



## ఈడీ విషయంలో మినహాయింపా?

## బిజేపి రాజకీయ కక్ష వ్యవహారం?

## ఇప్పటి వరకూ అనుమానితురాలు కూడా కాదు?

## కేవలం సాక్షిగానే ఆమెకు నోటీసులు?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## ఎలాగైనా కవితను ఇబ్బందులకు గురి చేయాలన్నదే బిజేపి లక్ష్యం?

- ఇప్పటి వరకూ అనుమానితురాలు కూడా కాదు?
- అలాంటప్పుడు పదే పదే విచారణకు పిలువడంలో ఆంతర్యమేమిటన్నదే బీఆర్ఎస్ ప్రశ్న?
- ఇప్పటికే ఒసారి తన వద్ద వున్న సమాచారం కవిత ఇచ్చానంటోంది?
- మీడియా అత్యుత్సాహం?

## ఢిల్లీ మద్యం కేసు విషయంలో కవిత నిందుతుల జాబితాలో లేదు?

## బీజేపీ పై బీఆర్ఎస్ నేతల అగ్రహం.



ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136 , 9908658888

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్,నేటిధాత్రి: రాజన్న బిడ్డని.. జగనన్న బాణాన్ని అని ఇంకా ఎంతకాలం చెప్పుకుంటావు? చెట్టుపేరు చెప్పుకొని ఎంత కాలం రాజకీయాలు చేస్తావు? తెలంగాణకు ఏం చేశావు? తెలంగాణ అంటే ఏం తెలుసు? తెలంగాణలో రాజన్న రాజ్యానికి రూపు లేదు. వైఎస్ అన్న పదానికే తావు లేదు. రాజన్న రాజ్యం. ..జగన్న బాణం అని పాచిపోయిన పాట తప్ప చెప్పుకోవడానికి షర్మిలకు చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఇప్పుడ జగనన్న కూడా షర్మిలను పట్టించు కోవడం లేదు..అది కూడా ఆమే స్వయంగా చెప్పిందే...అందుకే షర్మిలా...ఒట్టి మాటలు కట్టిపెట్టు. తెలంగాణకు ఏనాడైతే వైఎస్ కుటుంబం వ్యతిరేకం అని గుర్తించిందో ఆనాడే తెలంగాణ సమాజం మీ కుటుంబాన్ని ఛీ కొట్టింది. దూరం పెట్టింది. మానుకోటలో రాళ్ల వర్షం కురిపించి, తరిమేసింది. అయినా ఇంకా తెలం గాణ రాజకీయాలు పట్టుకొని షర్మిల వేలాడుతోంది. తెలంగాణ అంటే ఒక ఆత్మాభిమానం.. ఆత్మగౌరవం. అవేవీ లేని వాళ్లకు తెలంగాణ రాజకీయ వేధిక కావాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. తను పుట్టిన రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయలేని, రుణం తీర్చుకోలేని షర్మిల తెలంగాణ కోసం మొసలి కన్నీరు కార్చితే ప్రజలు నమ్ముతారా? కన్న తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు చీర కొనిస్తానంటే నమ్ముతారా? తెలంగాణ కోసం నిలువు కాదు..అడ్డూ కాదంటూ ప్రతి క్షణం అడ్డుపడిన వైఎస్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం క్షమిస్తుందా? తెలంగాణ ప్రజలు ఇంకా వంద సంవత్సరాలైనా వైఎస్ కుటుంబాన్ని, షర్మిలను నమ్మరు. అయినా తెలంగాణలో రాజకీయం చేస్తా...గెలిచి ఏలుతా షర్మిల పగటి కలలు కంటా అనుకుంటే ఎవరూ కాదనరు...ఇక్కడ రాజకీయాలు చేస్తా అంటే కూడా ఎవరూ అడ్డుపడడం లేదు. కాని తెలంగాణ అస్థితత్వం మీద, ఉద్యమ కారులు మీద, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత మీద షర్మిల ఎలాంటి వ్యాఖ్యలు చేసినా సహించం... అంతో ఇంతో జనానికి వైఎస్ కుటుంబం అనే సానుభూతైనా వుండేది. కాని ఎప్పుడైతే జగన్ పార్లమెంటులో తెలంగాణకు వ్యతిరేకంగా ప్లకార్డు ప్రదర్శించాడో అప్పుడే తెలంగాణ ప్రజల గుండెల్లో షర్మిల కుటుంబం తుడిచిపెట్టుకపోయింది. అయినా ఇంకా ఇక్కడ రాజకీయాల పేరుతో తెలంగాణ ఉద్యమ నాయకురాలు, మాజీ ఎంపి. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో షర్మిల చిల్లర మాటలు, వెకిలి దెప్పిపొడుపులు చేస్తుంటే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు. ముఖ్యంగా తెలంగాణ మహిళలు అసలే ఊరుకోరు. అయినా మా తాతలు నేతులు తాగారు...మా మూతులు వాసన చూడన్నట్లు రాజన్న పేరు చెప్పుకుంటే పబ్బం గడవని రాజకీయాలు ఎందుకు? అసలు నువ్వేంటో...నీ రాజకీయమేంటో...మహిళా సమాజ చైతన్యంలో నీ పాత్రేమిటో... తెలంగాణకు నువ్వు చేసిన మేలేమిటో ఒక్కటి చెప్పు? చెప్పుకోవడానికి ఏమీ లేనప్పుడే ఇలా చేత్త మాటలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకో..తెలంగాణలో రాజకీయాలు చేసుకో...కాని తెలంగాణ సాధనలో, తెలంగాణ మహిళా ఉద్యమానికి చైతన్య దీపికైన కల్వకుంట్ల కవిత విషయంలో ఇంకొక్క మాట మాట్లాడినా షర్మిలను క్షమించేది లేదు..వదిలిపెట్టేది లేదు...ఇంత కాలం పోనీ..పోనీ అనుకుంటూనే ఓపికతో వుంటున్నాం.. పాదయాత్ర పేరుతో నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై మాట్లాడుతూ, వారి చేత చీవాట్లు పెట్టించుకోవడం షర్మిలకు అలవాటైనట్లుంది. మహిళగా సభ్యత, సంస్కారంతో మాట్లాడాల్సిన విధానం వదిలేసి, ఎమ్మెల్యేలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని షర్మిల చూడడం విడ్డూరం. వెకిలి తనానికి నిదర్శనం. తెలంగాణలో అలాంటి సభ్యత లేని మాటలకు తావులేదు. దుర్భాషలకు చోటు లేదు. వెలికి మాటలను తెలంగాణలో ఉచ్చరించరు. వాటిని తెచ్చి తెలంగాణ రాజకీయాలను, సమాజాన్ని కలుషితం చేయాలని షర్మిల చూస్తోంది. ఇది ఏ తెలంగాణ వాది ఆహ్వానించరు. అంతేకాకుండా మరొక్కసారి కల్వకుంట్ల కవిత గురించి ఒక్క మాట మాట్లాడినా షర్మిలకు తెలంగాణ మహిళా సమాజం తగిన బుద్ది చెబుతుంది.

### తెలంగాణ కోసం, తెలంగాణ సమా జం కోసం, తెలంగాణ సాధన కోసం కల్వకుంట్ల కవిత అమెరికాలో చేస్తున్న ఉద్యోగం వదులకొని వచ్చింది.

తెలంగాణ పోరాటంలో పాల్గొన్నది. ఎండనక, వాననక ఉద్యమాన్ని సాగించింది. అసలు కల్వకుంట్ల కవిత మీద మాట్లాడే స్థాయ షర్మిలకు వుందా? కవితకు చేసిన త్యాగం, ఆమె చేసిన ఉద్యమం ఒక చరిత్ర. కాని షర్మిలది చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకునే చిల్లర రాజకీయం. అయినా పదేపదే తెలంగాణ మీద విషం చిమ్ముతూ, కల్వకుంట్ల కవిత అక్రమాస్తులంటూ పొద్దస్తమానం లేనిపోని మాటలు మాట్లాడుతోంది. ఇంతకీ షర్మిలకు తెలంగాణలో రాజకీయాలు చేయడానికి డబ్బు ఎక్కడినుంచి వస్తోంది. పాదయాత్రకు అవుతున్న ఖర్చు ఎవరిస్తున్నారు? వైఎస్. రాజశేఖరరెడ్డి పాలన పోయి దాదాపు పద్నాలుగేళ్లవుతుంది. అప్పటి అక్రమ సంపాదన తప్ప షర్మిల రాజకీయాలకు నిధులెక్కడివి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను పీల్చిపిప్పి చేసి, తెలంగాణ భూములు తెగనమ్మి, ఆస్థులు పోగేసుకొని, అక్రమ సంపాదనకు ఎగబడి వెనకేసుకున్న సొమ్ముతో ఇంకా జపం చేస్తున్న షర్మిలకు తెలంగాణలో రాజకీయం చేసే నైతిక హక్కులేదు. రాజ్యాంగపరంగా ఎక్కడైనా రాజకీయం చేయొచ్చు. కాని నైతికత అన్నది ఒకటుంటుంది. అది లేకుంటే రాజకీయాలు కూడా సాధ్యం కాదు...

### కల్వకుంట్ల కవిత ఒక ఉద్యమ నాయకురాలు.. ఉన్నత విద్యావంతురాలు..ఉన్నత ఉద్యోగం చేశారు.

తెలంగాణ ఆశ, ఆశయం, సాధన, ప్రజల ఆర్తి కవితకు తెలుసు. తెలంగాణ స్థితిగతులు తెలుసు. తెలంగాణ గోస తెలుసు. అందుకే ఆమె అమెరికా నుంచి వచ్చిన వెంటనే రాజకీయాలు చేయలేదు. తెలంగాణ సమాజంలో చైతన్యం కోసం, విద్యా వ్యాప్తి కోసం, యువత కోసం, వారికి సాంకేతిక విద్యలో నైపుణ్యం కోసం, వారి ఉన్నతి కోసం జాగృతి అనే స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేసి, ఎంతో మందికి మేలు చేసింది. సేవ చేసింది. సామాజిక బాధ్యతను నిర్వర్తించింది. ఇప్పటికీ కొనసాగిస్తోంది. ఇప్పుడు జాగృతిని దేశమంతా విస్తరించే పనిలో వుంది. తన శక్తి యుక్తులను సమాజ ఉన్నతి కోసం వినియోగిస్తోంది. దేశంలోని యువతకు మేలు చేసే పనిలో వుంది. అదీ కవిత అంటే...ఇందులో షర్మిల ఏ ఒక్క పనైనా చేసిందా? తన జీవితంలో ఏనాడైనా సామాజిక బాధ్యతను నిర్వర్తించిందా? వైఎస్ కాంగ్రెస్‌కు అధికారం తెచ్చారని గొప్పలు చెప్పుకోవడం, తమకు అన్యాయం జరిగిందని సానుభూతి కోసం మొసలి కన్నీరు కార్చడం తప్ప షర్మిల ఏం చేసింది? తెలంగాణలో ఇప్పటి వరకు ఏ ఒక్క విద్యార్థికైనా సాయం చేసిందా? ఏ ఒక్క సామాజిక కార్యక్రమం చేపట్టిందా? ఎంత సేపు రాజకీయం...అధికారం...ఇదే షర్మిల అసలు స్వరూపం...కుటిల స్వభావం..గోతి కాడి నక్క వినయం.

### కల్వకుంట్ల కవిత అంటేనే ఒక బ్రాండ్... ఆమె పోరాట యోధురాలు.. .తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించారు...

తెలంగాణ వచ్చాక ప్రజల ఆశీస్సులతో ఎంపిగా గెలిచారు. దేశంలోనే పేరు ప్రఖ్యాతులు సాధించారు. అనేక సందర్భాలలో గొప్ప స్పీకర్‌గా గుర్తింపు పొందరు. విదేశాలకు పార్లమెంటు డెలిగేషన్ వెళ్లినప్పుడు వారికి ప్రాతినిధ్యం వహించే బాధ్యతలు నిర్వర్తించారు. చట్టసభలో మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు పార్లమెంటులో ప్రస్తావన చేశారు...ఇటీవలే ఢిల్లీలో జంతర్ మంతర్ వేధికగా ధర్నా కూడ నిర్వహించారు. ఇదీ కల్వకుంట్ల కవిత అంటే...మరి షర్మిల అంటే ఏమిటో ఒక్కసారి ఆలోచించుకొని మాట్లాడితే బాగుం టుంది...లేకుంటే తన పరువు తానే తీసుకున్నట్లౌతుంది. మరోసారి నోరేసుకొని కవితపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తెలంగాణ మహిళా సమాజం ఊరుకోదని మాత్రం హెచ్చరిస్తున్నాను..



FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News

28-02-2026 నేటిధాత్రి

స్వప్నలోక్ అగ్ని ప్రమాద మృతులకు

## రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



8లో..

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

ఆందోళన వద్దు, అప్రమత్తంగా ఉందాం..

కోవిడ్ వాక్సిన్ తీసుకోవడంలో నిర్లక్ష్యం వద్దు



8లో..

శనివారం 18-03-2023 సంపుటి : 18 సంచిక : 305 పేజీలు : 10 రూ॥ 6.00






# కవిత జీవితమే ఒక ఉద్యమం






ఈడీ చెబుతున్నదేమిటి? చేస్తున్నదేమిటి?

ఈడీ ఏమైనా ఆకాశం నుంచి ఊడిపడిందా?

## తెలంగాణ పోరాటమే ఆమె జీవితం.

కవిత పట్ల ఈడీ అనుసరిస్తున్న వైఖరి మహిళా హక్కులను కాలరాడమే!

## బిజేపి అప్రజాస్వామిక ధోరణి దేశమంతా గమనిస్తోంది?

కవిత మీద బండి సంజయ్ వ్యాఖ్యలు కేంద్ర మహిళా కమిషన్ ఎందుకు స్పందించలేదు?

ఈడీ పరధి దాటడానికి కేంద్ర పెద్దల ఒత్తిడి కారణం కాదా?

బిజేపి పెద్దల కక్ష సాధింపులో కవితను ఇరికించే ప్రయత్నం చేశారు?

- అసలు కవిత విషయంలో మనీ లాండరింగ్ ఆపాదించడమే తప్పు?
- బిజేపికి మహిళలంటే ఎంత చిన్న చూపో ఇక్కడే తేలిపోయింది.
- ఇప్పటికైనా బిజేపి తన వైఖరి మార్చుకోకపోతే పతనమే!
- ఈడీ విచారణలో ఏం జరుగుతుందో బిజేపి ఎంపిలకు ఎలా తెలుస్తోంది?

ఒక్క కవిత మీద అంత దాడి చేస్తున్నారంటేనే బిజేపి ఎంత భయపడుతుందో అర్థం చేసుకోవచ్చు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## గోప్యంగా వుండాల్సిన విచారణ ఎలా లీకౌతోంది?

## చట్టాలు చేసే సభ్యురాలికే హక్కులు అందకపోతే...సామాన్యుల పరిస్థితి ఏమిటి?

## మహిళలకు రక్షణ చట్టాలు ఈడీ ముందు బలాదూరా?

## కవిత నిందితురాలు కాదు...అనుమానితురాలు కూడా కాదు?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** యత్ర నార్యంతు పూజ్యతే తత్ర రమంతే దేవతా! అన్నారు పెద్దలు. దేశం కోసం, ధర్మం కోసం అంటూ నిత్యం సుద్దులు వల్లించే బిజేపి పార్టీ పెద్దలు,నేతలకు మహిళలు రాజకీయాల్లో రాణించడం ఇష్టం లేదా? మహిళలు రాజకీయాల్లోకి రావొద్దా? రాణించొద్దా? ప్రజా సమస్యలపై మాట్లాడొద్దా? మిగతా నాయకులకన్నా గొప్పగా ప్రభావం చూపొద్దా? ప్రగతి శీల సమాజంలో రాజకీయాలను ప్రభావితం చేయొద్దా? అసలు బిజేపి ఆలోచన ఏమిటి? మహిళపట్ల బిజేపికి వున్న చిన్న చూపు ఏమిటో ఇప్పటికే అనేక సార్లు రుజువైంది. వాళ్లు చెప్పే మాటలకు, చేసే చేతలకు ఎక్కడా పొంతన లేదన్నది అనేక సార్లు రుజువు చేసుకుంటూనే వున్నారు. ప్రజలకు బిజేపి పార్టీ అసలు రంగు తెలిసిపోయింది. ఈసారి ఖచ్చితంగా బిజేపికి దేశ వ్యాప్తంగా బుద్ధి చెప్పేరోజులు దగ్గరనే వున్నాయి. తెలంగాణ రాజకీయ యవనికపై కల్లకుంట్ల కవితది సామాన్యమైన పాత్ర కాదు. నిజానికి ఆమె తెలంగాణ ఉద్యమానికి అందించిన చేయూత అంతా ఇంతా కాదు. సహజంగా ఎవరైనా రాజకీయావకాశాలు కలిసి వచ్చినప్పుడు చేస్తుంటారు. అంతదాకా ఎందుకు సినిమా నటులు రిటైర్ అయ్యే దశలో రాజకీయాల్లోకి వస్తుంటారు. ప్రజా సేవ అంటూ చెబుతుంటారు. రాజకీయాలలో అనూహ్యంగా కొందరు తెరమీదకు వస్తుంటారు. కాని కవిత రాజకీయాలు అందుకు భిన్నం. ముఖ్యమంత్రి కేసిఆర్ ఉద్యమాన్ని మొదలుపెట్టి,

చేసిన నాయకురాలు కవిత. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పటి కాలం చిన్నగా కనిపించొచ్చు..కాని ఆనాడు ఉద్యమ కారులు పడిన శ్రమ ఎంతో అనుభవించినవారికే తెలుస్తుంది. తాడు బొంగరం లేని బిజేపి నాయకులు ఏవోవో మాట్లాడతారు? ఎందుకంటే బిజేపిలో సీనియర్లమని చెప్పుకునేవారికి తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేదు. ఉద్యమంలో వాళ్లు పాల్గొన్నది లేదు. ఇక ఇప్పుడు పెద్ద నాయకులమైనట్లు వ్యవహరిస్తున్న వారికి అసలు తెలంగాణ ఉద్యమస్వరూపమే తెలియదు. అందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కవిత లాంటి ఉద్యమ కారులను పదేపదే అవమానిస్తున్నారు. రాజకీయాల్లో ఇది మంచి సంప్రదాయం కాదు...ఏది ఏమైనా కవిత లాంటి నాయకురాలు తెలంగాణ రాజకీయాల్లో వుండడం అన్నది తెలంగాణ సమాజం గర్వించదగ్గ విషయం. ఉద్యమ కాలం నాటి కుట్రలు, కుతంత్రాలు చూసిన కవితకు, బిజేపి ఉడుత ఊపులకు భయపడదు. ఆమె వెంట మొత్తం తెలంగాణ మహిళా సమాజమే కాదు, దేశంలోని మహిళలంతా కదలుతారు...అంటున్న బిజేపి అసహనం, దొడ్డి దారి పైత్యం, రాజకీయం కోసం చిల్లర జిత్తులు తెలంగాణలో సాగవు

### కవిత విషయంలో కావాలనే బిజేపి రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగుతోంది.

ఇదంతా దేశమంతా చూస్తోంది. ఒక మహిళ పట్ల బిజేపి ప్రభుత్వం చేస్తున్న దాడి, మొత్తం మహిళా సమాజం మీద జరుగుతున్నట్లే లెక్క. పూట పూటకు, రోజు రోజుకు కవిత మీద ఎన్నో ఆరోపణలు, చిల్లర విమర్శలు సాగిస్తున్నారు. కవిత ఏ పని చేసినా అది భవిష్యత్తు సమాజానికి దిశా నిర్ధేశం చేసేలా వుంటుంది. అందులో భాగంగానే ఈడీ విచారణ అన్నది కూడా రాజ్యాంగ బద్దంగా సాగాలి. చట్టబద్దంగా వుండాలి. మహిళల హక్కుల రక్షణ అమలు కావాలి. అంతే గాని ఎంపిగా కేంద్ర అత్యున్నత చట్ట సభకు ప్రాతినిధ్యం వహించి, ఇప్పుడు రాష్ట్రంలో పెద్దల సభ సభ్యురాలైన కవిత పట్లనే ఈడీ ఇలా వ్యవహరిస్తుంటే, ఇక సామాన్యమైన మహిళకు దేశంలో రక్షణెక్కడిది. దర్యాప్తు న్యాయంగా జరగాలని కవిత కోరుతోంది. అది కూడా తప్పేనా...పక్షపాతంగా కక్ష పూరితంగా సాగొద్దని మహిళా సమాజం కూడా కోరుతోంది. ఎంత సేపు పిఎంఎల్‌ఏ చట్టంలో అది వుంది..ఇది వుంది...అంటూ లేని భాష్యాలు బిజేపి నేతలు చెప్పడంలో ఆంతర్యమేమిటి? ఈ చట్టంలో ఇప్పటికే అనేక సార్లు మర్పులు చేశారు... మన దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగంలోనే కాలనుగుణంగా అనేక మార్పుల చేశారు..అలాగే ఈడీ నిబంధనలు కూడా మార్చారు. కాని ఈడీ ముందు ఎవరైనా ఒక్కటే అంటూ వితండ వాదాలు చేస్తూ, మహిళల హక్కులను కించపర్చడమేనా బిజేపి నేతలు నేర్చుకున్న విలువలు. కవిత ఇప్పటికే నాలుగు సార్లు అటు ఈడీకి గాని, ఇటు సిబిఐకి గాని సహకరించిన విషయం తెలిసిందే..అయినా ఆమె సహకరించడంలేదని బిజేపి అసత్య ప్రచారం చేయడం సరైంది కాదు. నిజానికి సిఆర్‌పిసిచట్టం 160 ప్రకారం ఒక మహిళను ఏ సందర్భంలోనైనా విచారించాల్సి వస్తే కచ్చితంగా ఆమెకున్న హక్కులకు లోబడే దర్యాప్తు జరగాలి. కాని ఈడీ ఇందుకు మినహాయింపు కాదు..ఈడీ కవిత సెల్‌ఫోన్ లాక్కోవడం నిబంధనలకు వ్యతిరేకం అన్నది న్యాయనిపుణులు చెబుతున్న మాట. ఇదే ఆమె ఈడీని ప్రశ్నిస్తోంది. పైగా ఈడీ తన పరిధిలో లేని, తనకు సంబంధం లేని అంశాల ప్రస్తావన తీసుకురావడం కూడా తన పరిధి దాటి వ్యవహరించడం కాదా? ఇదిలా వుంటే ఈడి విచారణ సమయంలో అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ కవిత లేఖాస్త్రం సంధించారు. ఆమె ధైర్యానికి ఇది ఒక సంకేతం. ఎందుకుంటే తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలకు సైతం లెక్క చేయకుండాపోరాటం చేసిన వనిత కవిత. అలాంటి కవితను ఈడి బెదిరిస్తే కవిత బెదురుతుందా? అదురుతుందా?

### ఈ రోజు కొన్ని మీడియా సంస్థలు కవిత మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు, కవిత విజ్ఞప్తిని కోర్టు తోసిపు చ్చినట్లు ఎవరికి వారు కట్టుకథలు అల్లి ప్రచారం సాగించారు.

ఇదేనా మీడియాకు ఒక మహిళా నాయకురాలు, ఉద్యమకారురాలు పట్ల వ్యవహరించాల్సిన తీరు..మీడియా కూడ ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీడియా సమజాంలో జరిగే విషయాలపై నిజానిజాలు తెలియజేసేలా వుండాలే, గాని మీడియాకూడా లేనిపోనివి సృష్టించడం తగదు. ఈడీ కూడా తన పరిధి దాటి చేస్తున్న విన్యాసాలు కూడా సరైనవి కాదు. ఆ సంస్థ మీద బిజేపి పెద్దల ఒత్తిడి ఎంతో వుందనేది వాస్తవం. అయినా రాజ్యాంగబద్ధమైన సంస్థ ఇలా వ్యవహరిస్తూ, సమన్లు జారీ చేసిన సమయంలో చెప్పని విషయాలను కూడా ప్రస్తావించడాన్ని కవిత ఎంతో ధైర్యంగా ప్రశ్నించింది. అందుకు కవితను ప్రతి మహిళ అభినందించాలి. కవిత ఫోన్‌తో ఈడీకి ఏం సంబంధం? ఫోన్‌అనేది వ్యక్తిగతమైనది. అందులో అనేక అంశాలుంటాయి. అలాంటి ఫోన్‌ను తెప్పించి, స్వాదీనం చేసుకోవడం వ్యక్తిగత హక్కును, స్వేచ్ఛను హరించడమే అవుతుంది. సహజంగా ఆరు గంటల వరకే దర్యాప్తు జరగాలి. కాని కవితను రాత్రి 8గంటలదాకా విచారణ చేయడం అంటే కుట్ర కోణం దాగి లేదా? ఈ నెల 11న జరిగిన విచారణలో నిందితుల ముందు ఈడీకి వున్న అనుమానాలు నివృత్తి చేసుకోవడం కోసమే అనుమానితురాలిగా కవితను విచారణకు పిలిచారు. మరి కవిత ప్రశ్నించినట్లుగా నిందితులను ఆమె ముందుకు ఎందుకు తీసుకురాలేదు? ఇది ఈడీ ఉల్లంఘన కాదా? ఒక మహిళా నేతమీద ఈడీ వ్యవరిస్తున్న తీరుపై దేశమంతా చర్చజరుగుతోంది. బిజేపి కుట్రనంతా గమనిస్తోంది. కవిత లాంటి నాయకులనే భయపెట్టామన్న ప్రచారం చేసుకోవడం కోసం, బిఆర్‌ఎస్‌ను దెబ్బతీయాలనే కుట్ర చేస్తున్న బిజేపికి తగిన బుద్ది ప్రజలే చెబుతారు..దేశం నుంచి బిజేపిని తరిమికొడతారు..వినేశ కాలే వివపరీత బుద్ధి అని బిజేపి తన అహంకార పూరిత రాజకీయాలకు కాలం చెల్లే రోజులు దగ్గరనే వున్నాయి. కవిత విషయంలో దేశంలోని మహిళా సమాజమంతా ఆమెకు మద్దతుగా వుంటుంది. కేంద్రాన్ని ఎండగట్టేందుకు ఎల్లప్పుడు మహిళా లోకం సిద్దంగానే వుంటుంది.






నిష్పక్షపాత వార్తా నిజరూపం
# నేటిధాత్రి®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


బుధవారం 22-03-2023 సంపుటి : 18 సంచిక : 308 పేజీలు : 12 రూ॥ 6.00



# ఈడీతో ఢీ...అంటే ఢీ

## రాజ్యాంగ బద్ధ సంస్థ వ్యవహరించాల్సిన తీరిది కాదు?

## రాజకీయ కక్ష ఈడికెందుకు కవిత ఘాటు వ్యాఖ్య!




## నేను సాక్షినే అన్నారు.. ఎన్నిసార్లైనా విచారించుకోండి?

# తెలంగాణ ధీర... కవిత

## ఈడీ నో క్రెడిబిలిటీ!

### ఈ వేధింపులేంటి? కవిత సూటి ప్రశ్న

### నేను సాక్షినా..? అనుమానితురాలినా?








హైదరాబాద్,నేటిధాత్రి:

కవిత అంటే ఒక ప్రశ్న. కవితంటే ఒక ధైర్యం.. స్థైర్యం..ఆత్మవిశ్వాసం..ఉద్యమం..పోరాటం.. తిరుగబాటుకు నిర్వచనం..నిజాయితీకి నిలువెత్తురూపం.. ప్రజాసేవకు నిలువుటద్దం..తెలంగాణ ప్రజలంటే ప్రాణం..ప్రగతి సోపానం..ప్రగతి శీల సమాజ నిర్మాణానికి తార్కాణం.. కవిత. ఆమె గురించి తెలియక, ఆమె అడుగులు తెలియక, ఆమె మనోబలం తెలియక, ఆమె త్యాగం తెలియక చాలా మంది చాల రకాలుగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్షాలకు ఆమెను ఎలా ఎదుర్కొవాలో తెలియక, బిఆర్‌ఎస్‌ను ఎలా అంతర్మధనంలో పడేయాలో తెలియక బిజేపి అల్లిన కట్టుకథ...అల్లిబిల్లి ఆట.. కవితను లిక్కర్ కేసులో ఎలాగైనా ఇరికించాలన్న కుట్ర కోణం...బిజేపి ఈడీ వెనకుండి ఆడిస్తున్న బాగోతం....అన్నది భారతరాష్ట్ర సమితి ప్రతి కార్యకర్త చెప్పే మాట. అవును ఇందులో బిజేపి చెప్పే మాటలకు, ఈడీ ప్రచారం చేస్తున్న వార్తలకు, కవిత విషయంలో అసలు వాస్తవాలకు ఎక్కడా పొంతన కనిపించడం లేదు. ఇది జనం అనుకుంటున్న మాట. ఇదే నిజం కూడా అంటూ దేశంలోని ఇతర పార్టీలు చెబుతున్న మాట. అయినా ఈడీ అనేదానికి ఇప్పటిదాకా ఒక క్రెడిబిలిటీ వుంటుంది. వుండాలికూడా... కాని కేంద్రంలో అధికారంలో వున్న పార్టీలు వాటిని వాడుకోవడం అలవాటుగా మార్చుకు న్నాయి. ఆ పార్టీలకు వ్యతిరేకంగా వున్న పార్టీలను తమ వైపు తిప్పుకోవడానికి ఈడిని ఆయుధంగా వాడుకుంటున్నాయి. ఇది రాజకీయ పార్టీలు అనుకుంటున్న మాట. బిజేపిని తప్పుపడుతున్న మాట.

**కల్వకుంట్ల కవిత.. ఒక్కరే ఇంత కాలానికి ఈడీ అనే సంస్ధకు చుక్కలు చూపించిందని చెప్పొచ్చు.**

ఈడీ అత్యుత్సాహాన్ని ప్రశ్నించిన ఏకైక రాజకీయ నాయకురాలు. ఇప్పటి వరకు ఈడీ అంటే భయపడిన వాళ్లే కాని, ఎవరూ దాన్ని నిందించలేదు. నిలదీయలేదు.

## ఈడీని కవిత నిలదీత?

ఎదిరించలేదు. లోపాలు ఎత్తి చూపలేదు. కాని మొదటిసారి ధైర్యంగా కల్లకుంట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..ఈడీకే ప్రశ్నలు సంధించింది. కేసు పూర్వాపరాలు పక్కన పెడితే రాజ్యాంగ బద్ధ సంస్థ అసంబద్ధంగా వ్యహరిస్తుంటే కూడా ప్రశ్నించలేకపోవడం నాయకుల తత్వం కాదు. అందుకే నింద చెరిపేసుకోగల నమ్మకం, ధైర్యం వున్న వాళ్లు మాత్రమే కవితలాగా మాట్లాడగలరు. ఆమె ఏకంగా ఈడీ డిప్యూటీ డైరెక్టర్‌కు ఉత్తరం రాయడం ఒక సంచలనం. ఇప్పటి వరకు కనీసం అలాంటి ఆలోచన కూడా ఎవరూ చేయలేదు. అందుకే కల్వకుంట్ల కవిత అంటే తెలంగాణ పతాక అన్న పేరు మరోసారి సార్ధకం చేసుకున్నారు. తెలంగాణ ధీర అంటే కవిత అని మరోసారి నిరూపించారు. అసలు ఈడీ చెబుతున్నట్లు లిక్కర్ కేసులో తనకేం సంబంధం అన్న ప్రశ్నను ఆమె ముందునుంచి చెబుతూనే వస్తుంది. అయినా ఈడీ చేస్తున్న విన్యాసాన్ని ఆమె వ్యతిరేకిస్తున్నారు. వారి అసంబద్దమైన ప్రశ్నలకు కౌంటర్లు కూడా భహిరంగంగానే ఇస్తున్నారు. అంతటి ధైర్యవంతురాలిని

## కవిత ధైర్యానికి దేశమంతా ప్రశంసలు

## ఇవిగో.. నా ఫోన్లు

ఎందుకు ఈ కేసులోకి లాగామా? అని అటు బిజేపి, ఇటు ఈడీలు తలలు పట్టుకునే స్ధితిని తెచ్చిన కవితను దేశం మొత్తం హాట్సాఫ్ అంటున్నారు.

**ఈ నెల 11న రమ్మన్నారు..వచ్చాను..!**

మళ్లీ రమ్మన్నారు...సమన్లు ఇవ్వలేదు..కాని ముందే లీక్ చేశారు..నా ఫోన్‌తో మీకేం పని..ఇంటికి పంపించి ఫోన్ తెప్పించేలా చేశారు..తెప్పించాను..దాన్ని సీజ్ ఎందుకు చేశారు..ఇదీ కవిత అభ్యంతరం. మహిళగా తనకున్న హక్కులను కాలరాసే హక్కు ఈడీకి లేదు. ఇది కవిత వాదన. ఇందులో నిజముంది? ఒక మహిళకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడం కూడ నేరమే అవుతుంది. ఈ విషయంలో సుప్రింకోర్టు ఎలా స్పందిస్తుందనేది త్వరలోనే తేలనుంది. సరే చట్టాలు చెబుతున్నాయి..అని..అంత ఖచ్చితంగా వున్నాయని ఒక మాజీ ఎంపి..ప్రస్తుత ఎమ్మెల్సీ , మహిళ అని కూడా చూడకుండా రాత్రి పొద్దుపోయేవరకు ఎనమిది తొమ్మిది గంటల దాకా విచారించాల్సినంత అవసరం ఏముంటుందో ఎవరికీ అర్ధం కావడంలేదు. అయినా పలిగిలిపోని ఫోన్లును పగిలిపోయినట్లు, పగలగొట్టినట్లు ఎవరు ప్రచారం చేశారు? ఎందుకు ప్రచారం చేశారు? ఎవరు చేయమన్నారు? ఈడీ ఈ విషయాన్ని ఎలా బైటపెట్టింది? అన్న వాటికి కూడా సమాధానాలు రావాల్సివుంది. లిక్కర్ కేసులో నిందితులుగా చెప్పబడుతున్న వారి ఫోన్ల వివరాలు బైట పెట్టడం వరకు ఓకే..కాని కవిత ఇప్పటికీ నిందితురాలి జాబితాలో లేదు. ఎఫ్ఐఆర్ ఏమీ నమోదు కాలేదు? కేవలం సాక్షిగానే కవితను పిలున్నామన్న సంగతి కూడా ఈడీయే చెబుతోంది. మరి సాక్షుల హక్కులను కాలరాయమని చట్టం చెబుతోందా? అన్నదే కవిత అభ్యంతరం. ఫోన్ అన్న తర్వాత అనేక అంశాలుంటాయి. ఆమె ప్రజా నాయకురాలు. ప్రజా సమస్యలకు సంబంధించిన వివరాలుంటాయి. కుటుంబ విషయాలుంటాయి. వ్యక్తిగత గోప్యతలుంటాయి. ఇలా అనేక రకాల విషయాలు ఫోన్‌లోనే నిక్షిప్తమై వుంటున్న రోజులివి. ఆమె ప్రమేయంలేకుండా, ఆమె సమ్మతం లేకుండా బలవంతంగా సీజ్ చేయడాన్ని ఆమె సవాలు చేస్తోంది. సుప్రింకోర్టును కూడా ఆశ్రయించింది. ఇలా ప్రజల హక్కులను కాలరాయడం రాజ్యాంగబద్ద సంస్థల విధి కాదని ప్రపంచానికి తెలియజేసేందుకు కవిత మొదలుపెట్టిన ప్రశ్నల వర్షం రేపటి సమాజానికి జవాబులను అందిస్తుందని చెప్పడంలో సందేహంలేదు. అంతే కాకుండా బిజేపి వాషింగ్ పౌడర్ నిర్మా కథలను కవిత ఈడీ అధికారులను ప్రశ్నించడం కొసమెరుపు. అసలు కవిత వ్యక్తపరుస్తున్న సందేహాల మీద చర్చ చేయాల్సిన మీడియా అదిగో అరెస్టు...ఇదిగో అరెస్టు అన్న వార్తలు తప్ప...హక్కుల రక్షణల గురించి చర్చించకపోవడం గమనార్హం.

## నిందితురాలిగా ప్రచారం ఎలా సాగుతోంది...అని నిలదీత?

## నా ఫోన్లు పగలగొట్టానన్న అసత్య ప్రచారం ఎందుకు చేస్తున్నారు?

## ఎందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారు? ఇన్ని సార్లు ఎందుకు విచారిస్తున్నారు?



19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
# నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 19-03-2024 సంపుటి : 19 సంచిక : 297 పేజీలు : 10 రూ॥ 6.00




# కక్ష సాధింపులో కవిత అరెస్ట్!?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888

- ఇంత కాలం ఆగి..ఇప్పుడే ఎందుకు?
- బీజేపీ అత్యాశ...తెలంగాణలో దేవులాట!
- రాజకీయం తప్ప నైతికత వుందా?
- బీజేపీ ఒత్తిడితోనే కవిత అరెస్టు?
- కేసీఆర్ ఆత్మస్థైర్యంపై బీజేపీ ఆట!
- చంద్రబాబు బీజేపీతో కలిశాకనే కదలిక.
- బీఆర్ఎస్‌ను ఖతం చేసి..బీజేపి బలపడాలనే కుట్ర?
- కవిత అరెస్టు అందులో భాగమే!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- ఏడాదిన్నర తర్వాత అరెస్టు ఒక వ్యూహమే!
- రాజకీయంగా బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టాలనే..
- ఇప్పటి దాకా ఆగి...ఇప్పుడు అదును చూసి.
- **కేసీఆర్ వ్యూహాలపై వేట.**
- కేసీఆర్‌ను కట్టడికి ప్రణాళిక.
- ఓడిపోయినప్పుడే ఒత్తేయాలని నిఘా.
- ఎన్నికల సమయంలో కేసీఆర్ చేతులు కట్టేసే ప్రయత్నం.
- ఇది తెలంగాణ జనం ప్రశ్న.

హైదరాబాద్, నేటిధాత్రి:

నాది అక్రమ అరెస్టు. శనివారం డిల్లీలో కోర్టుకు హాజరయ్యే సమయంలో చుట్టుముట్టి ప్రశ్నించిన మీడియాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధైర్యంగా చెప్పిన ఒకే ఒక్క మాట. కవితలో కుంగుబాటు లేదు. గొంతులో తడబాటు లేదు. అరెస్టయ్యానన్న భయం లేదు. న్యాయం తన వైపే వుందన్న నమ్మకం తోడుగా ఆమె ఈ వ్యాఖ్య చేసింది. తెలంగాణ గుండె ధైర్యం మరోసారి చూపించింది. వీరనారిలా తన అరెస్టును ఒక్క మాటలో ప్రశ్నించింది. తేల్చేసింది. తన అరెస్టు ఇల్లీగల్ అనుకుంటూ ముందుకు సాగింది. దటీజ్ పవర్ ఆఫ్ తెలంగాణ వాయిస్ అన్నట్లు వినిపించింది. ఎందుకంటే ఆరోపణలన్నీ నిజం కావు. రాజకీయ కక్షపూరిత వేధింపులు ఎప్పటికీ నిలబడవు. అబాండాలు రుజువు కావు. కక్ష సాధింపు చర్యలు ఎప్పటికీ ఫలించవు. విమర్శలు ఎప్పుడూ నీటి మీద రాతలే. ఎత్తిపొడుపులు పొద్దుపొడుపులు కావు. అరెస్టులన్నీ నిలబడవు. ఆత్మ స్థైర్యం ముందు బలాదూర్. రాజకీయాలన్నీ శాశ్వతం కాదు. పదవులెవ్వరికీ జీవితాంతం తోడు కావు. కేంద్రాన్ని ఏలుతున్న వారే ఎప్పుడూ అధికారంలోనే వుండరు. పగలు, ప్రతీకారాలకు రాజకీయాల్లో చోటు లేదు. రాత్రి పగలు వున్నట్లే, ప్రతి పార్టీకి వెలుగు నీడలుంటాయి. అపనిందలు పడుతూనే వుంటాయి. నిజాయితీగా పనిచేసేవారిని వెంటాడుతూనే వుంటాయి. కాని వ్యవస్థలో కలతలు రావొద్దు. ఆత్మహత్యా సదృష్యాలు కావొద్దు. ఇప్పుడు బిజేపి చేస్తున్నది అదే..బిజేపి హయాంలో కలుపుకుపోయే రాజకీయాలు మాయమయ్యాయి. కెలుక్కుంటూ వెళ్లే రాజకీయాలే కనిపిస్తున్నాయి. అవే రాజ్యమేలుతున్నాయి. పదేళ్లు అధికారంలో వుండడం పెద్ద గొప్పకాదు. గతంలో ఇంతకంటే ఎక్కువ కాలం రాజ్యమేలిన పార్టీలున్నాయి. కాని బిజేపిలాగా మిడిసిపడలేదు. పదేళ్లకే అహం బ్రహ్మోస్మి అన్నంత భ్రమలో బతకలేదు. బిజేపి మూలంగా మంచికి కూడా బురద రుద్దే దౌర్భాగ్యపు రాజకీయాలు కమ్ముకుంటున్నాయి. బిజేపి మూలంగా దేశ వ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలు మనుగడ కోల్పోతున్నాయి.

దేశంలో ప్రాంతీయ పార్టీలు వుండొద్దు. కొత్తవి రావొద్దు. అవి ఎదగొద్దు. జాతీయ స్థాయిదాక విస్తరించొద్దు. ముఖ్యంగా దక్షిణాది రాజకీయాలు డిల్లీ వైపు చూడొద్దు. ప్రజాదరణ పొందొద్దు. కేంద్రంలో కొత్తగా జాతీయ పార్టీలు పురుడు పోసుకోవద్దు. బిజేపిని మించి పోవద్దు. కాంగ్రెస్‌ను దాటి రావొద్దు. మొత్తంగా జాతీయ రాజకీయాలలో ప్రాంతీయ పార్టీలు వేలు పెట్టొద్దు. కూర్చోమంటే కూర్చోవాలి. నిలుచో అంటే నిలుచోవాలి. అంతే కాని డిల్లీలో రాజకీయం చేయొద్దు. ఎదుగొద్దు. బిజేపి పెద్దలు చెప్పినట్లు తలూపితే చాలు.. వాళ్లు వద్దనుకుంటే రాజకీయంగా కనుమరుగైతేనే మేలు..ఇది బిజేపి అనుసరిస్తున్న సిద్దాంతం.. నిజానికి బిజేపి తన సిద్దాతాంతాలను ఎప్పుడో తుంగలో తొక్కింది. ఆరెస్సెస్ భావజాలాన్ని కమ్మేసింది. ముఖ్యంగా ప్రధాని మోడీ చెప్పిన సూత్రమే నడుస్తోంది. ఆయన తప్ప మరో వ్యక్తి, పార్టీ కనిపించొద్దన్న ఆధిపత్యమే కొనసాగుతోంది. అందులో భాగంగానే కవితను ముందు పెట్టి తెలంగాణ రాజకీయాలలో బిఆర్ఎస్‌ను అంతం చేయాలని కుట్ర పన్నుతున్నారు. రెండేళ్ల క్రితం వెలుగులోకి తెచ్చిన సంగతి నాన్చి, నాన్చి ఏడాదిన్నర తర్వాత ఇప్పుడు కవితను అరెస్టు చేశారు. ముఖ్యంగా మనీ లాండరింగ్ కేసులో చట్టాలను అడ్డం పెట్టుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలు నైతికం కాదు. దక్షిణాదిన బిజేపి పాగా వేయాలి. అది రాజకీయంగా జరగాలి. ప్రజాస్వామ్య బద్దంగా జరగాలి. ప్రజల మనసు చూరగొని సాగాలి. ప్రజల మనసు గెల్చుకొని గెలవాలి.

తెలంగాణలో బిజేపి పాగా అన్నది ఒక రకంగా అత్యాశే. దేశ వ్యాప్తంగా ముఖ్యంగా ఇంత కాలం ఉత్తరాధిన ఊపులో వున్నట్లు, బిజేపికి వ్యతిరేకత లేదన్నట్లు వుండి ఒక్కసారిగా ఆ పార్టీకి ఏమైంది? మోడీ ప్రభ ఎందుకు మసకబారుతోంది? బిజేపిలోనే మోడీ ప్రభావం మెల్లిగా తగ్గుతోంది. నిజానికి యూపిఏ2 తర్వాత బిజేపికి కాలం కలిసొచ్చింది. మోడీ మంత్రం ఉత్తరాదిన జపమైంది. అంతో ఇంతో దక్షిణాది కూడ కలిసి వచ్చింది. ఇక అదికారంలో వున్నప్పుడు హైందవాన్ని ముందు పెట్టుకొని మరింత రాజకీయం చేయాలని చూశారు. గత పదేళ్లుగా అనుకున్నది సాధించుకున్నారు. కాని ప్రజల్లో పదే పదే మతం ముసుగు తప్ప, ప్రగతి భావజాలం బిజేపి వదిలేసిందన్నది తేలిపోయింది. ప్రజలు అభివృద్ధి కోరుకునే దశగా ఆలోచనలు చేస్తున్నారు. నిజానికి బిజేపిని రామజన్మభూమి జపం నిలబెట్టింది. ఇప్పుడు అదే బిజేపి తిరోగమనానికి కారణమౌతోంది. రామ మందిర నిర్మాణం దేశమంతా ప్రశంసించింది. కాని ఆ ప్రభావం బిజేపికి అనుకూలంగా మారినట్లు కనిపించడం లేదు. అందుకే బిజేపి కొత్త ఎత్తులకు, పొత్తులకు ఎదురుచూస్తోంది. ఓ వైపు ఈసారి 400 సీట్లు సాదిస్తామంటూ ప్రగల్భాలు పలుకుతోంది. మరో వైపు పొత్తుల కోసం వెంపర్లాడుతోంది. ఒక రకంగా చెప్పాలంటే ఉత్తరాదిన బిజేపి ఆశలు వదిలేసుకున్నది. ఇప్పుడు దక్షినాధిన పడిరది.

ఆంధ్రప్రదేశ్‌లో బిజేపికి పెద్దగా ఆశలు లేవు. కాని తెలుగుదేశం, జనసేన జతతో చిరు ఆశలతో వుంది. కాని తెలంగాణలో రాష్ట్ర నాయకులు మూలంగా తన గోతిని తాను బిజేపి తవ్వుకుంటోంది. గత శాసన సభ ఎన్నికల్లో బిజేపి గెలుస్తుందన్న భ్రమలు పటాపంచెలయ్యాయి. కర్నాటకలో కాంగ్రెస్ గెలుపుతో ఆశనిపాతం మిగిలిన, బిజేపి కవిత ఆరెస్టు ఆనాడే జరిగితే బిజేపి అదికారంలోకి వచ్చేదన్న వాదనకు బలం పెంచారు. రాష్ట్ర బిజేపి నాయకులు కేంద్ర పెద్దలచెవిలో జోరిగలుగా మోత మోగించారు. శాసన సభ ఎన్నికలకు ముందు రెండేళ్లుగా కేసిఆర్ అరెస్టు, కేటిఆర్ అరెస్టు, కవిత లిక్కర్ కేసులో అరెస్టు అంటూ నిత్యం వివాదాలు రేపేవారు. కేవలం కవిత అరెస్టు ఆగడం వల్లనే తెలంగాణలో అదికారంలోకి రాలేదన్న వాదనను కేంద్ర పెద్దల ముందు పెట్టి, కవిత అరెస్టు దాకా తెచ్చారు. రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు.

తెలంగాణలో బిఆర్ఎస్‌ను అంతం చేయడం అన్నది బ్రహ్మతరం కూడా కాదు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలు బలంగా వున్న దక్షిణాదిన బిజేపికి స్థానం వుండదు. దక్షిణాదిన రాజకీయం చైతన్యం ఎక్కువ. ఉద్యమాల ఉనికి వుంటుంది. పోరాటాల చరిత్ర వుంటుంది. స్వశక్తి మీద జీవించాలన్న పట్టుదల వుంటుంది. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులుంటాయి. యువతలో వివేకం, చైతన్యం వుంటుంది. వాటిని నమ్ముకోకుండా, కేవలం ఆరోపణలు,అరెస్టులతో ప్రాంతీయ పార్టీలను బలహీనం చేయాలని చూస్తే దక్షిణాది జనం అంగీకరించరు. పార్టీ కార్యకర్తలు, నాయకులు చెప్పే విషయాలలో నిజా నిజాలను గ్రహించకుండా నిర్ణయాలుతీసుకుంటే ఎవరు తీసుకున్న గోతిలో వాళ్లే పడతారు. కవిత అరెస్టుతో కేసిఆర్‌ను కట్టడి చేయొచ్చన్న ఆలోచనే బిజేపి పతనానికి నాందిగా మారనున్నది. కేసిఆర్ తెలంగాణకు మార్గం. ఆత్మగౌరవానికి నిదర్శనం. ఆయనను రాజకీయంగా దెబ్బకొట్టాలంటే ఆయనను మించిన సంక్షేమం చేసి చూపించాలి. కాని కేసిఆర్‌ను వ్యక్తిగతంగా దెబ్బతీయాలని చూస్తే రక్షణ కవచం తెలంగాణ సమాజమే నిలబడుతుంది. అది తెలుసుకోకుండా బిజేపి ముందుకెళ్లింది. శాసన సభ ఎన్నికల ముందు చేసిన తప్పిదం ఇప్పుడు చేస్తే పార్లమెంటు సీట్లు ఆగమౌతాయనుకున్నారు. ఎన్నికల సమయంలో కేసిఆర్ కట్టడి చేయాలని పగటి కలలు కంటున్నారు. ఈడీ వస్తుందా? బోడి వస్తుందా? అని సవాలు చేసిన కేసిఆర్‌ను కట్టుదిట్టం చేస్తాం..
కాళ్లు చేతులు కట్టేస్తామంటే...కుదిరే పనికాదు. కేసిఆర్‌ను రాజకీయంగా అణిచి వేయడం ఎవరి వల్లా కాదు. కవితను అరెస్టు చేసి, కేసిఆర్‌ను మరింత నిద్రలేపారు..ఆయనను పగపట్టామని అనుకుంటున్నారు. కాని కేసిఆర్‌ను దెబ్బకొట్టడం బిజేపి వల్ల కాదు.

19 ANNIVERSARY YEAR
నేటిధాత్రి
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Tuesday 19-03-2024 Vol: 19 Issue: 297 Pages :10 Rs 6.00




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# Kavitha arrest is Vindective Act!?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- BJP covetousness to gain in Telangana
- There is no ethic except political play
- Is BJP pressure behind this arrest?
- BJP playing on KCR confidence.
- Play began after Chandrababu joined in NDA
- BJP wants to strengthen itself dismantling BRS
- Kavita arrest is part of BJP political play
- After one and half year arrest means, clear political strategy
- To create political damage to BRS

- Hunting on KCR strategies
- Planning to restrict KCR
- Hide behind to crush when defeated
- To tighten the hands of KCR during elections
- This is the question of raised by people of Telangana

Hyderabad, netidhathri :

“My arrest is illegal”, firmly said Kavita in Delhi, before taking her to Court. This was her courageous answer when media asked about her arrest. There was no hang down in her while giving such answer. No traces of fear appeared in her voice. No signs of afraid had seen her face. Firmness in voice depicts her confidence that justice is on her side. With steadiness she questioned the legality behind this arrest. This shows the power of Telangana voice. We can’t find any truth behind such allegations. Criticisms are very common. They are like writings on water. A taunt never becomes fact and all types of arrests never stand in firm. All such allegations, arrests remain vain before self confidence. The political plays never continue in persistence. Political posts are not everlasting one. Nobody continue in power forever. In politics there is no place for enmity and revenge. Up and downs in politics are like day and night. Allegations will always be there. They are very common in the case of such leaders who work with honest. But there shall not be any disturbances in the system. They shall not have any suicidal affect on the system. Unfortunately BJP has been plying such politics. After coming to power it has forgotten the politics of involving everybody. Dig up politics became very common. To continue in power for ten years can’t be considered as a great thing. In previous number of parties had ruled respective states of country more than this period. But no party had shown insolent behaviour like Bharatiya Janata party. Because of BJP politics mud sprinkling politics became very common. Only for ten years in power no party had shown such arrogance like BJP. With the political play of BJP, regional parties in India gradually losing their existence.

BJP is following the ideology of crushing the regional parties. It doesn’t want the existence of regional parties. Especially BJP is against looking towards Delhi by South Indian parties. It never wants such parties to dominate the national politics. BJP great wish is to make the regional parties confined their politics against Congress. It doesn’t like the regional parties to have greater role in national politics. BJP top leadership wants these parties to do what they say. In reality BJP already ignored its genuine political ideology. It is engulfed by RSS ideology and doing as per the direction of Prime Minister Narendra Modi. His dominant role in the party has not been allowing anybody to express their opinions. In this background BJP resort to arrest Kavita an want to dismantle the fort of BRS in Telangana. Really speaking two years back this liquor scam came into limelight. Till now BJP sopped this case and finally after one and half year it took decision to arrest Kavita. It is not good play politics using rules and regulations in money laundering. It not ethical and is relay nothing but political revenge.

BJP now wants to have its foot hold in South India. This shall be occurred democratically as per genuine politics. This shall be achieved by winning the hearts of the people but not with crooked politics.

Getting foothold in Telangana is nothing but covetousness for BJP. Till now North India remains strong hold for this party. All of a sudden what happened? Is Modi influence gradually diminishing in that region? After ten years of UPA rule, the period turned in favour of BJP. Modi became popular in North India and in some extent in South India. While in power BJP wants to do it politics behind the screen of Hindutva. During this ten year tenure BJP leadership achieved the goal what they have set to reach. In this background BJP relinquished the development agenda and continue to bring front the religious politics. In reality once Ramajanma bhoomi issue became lifeline to BJP. Now people want strong development but not politics in the name of religion. So these religious politics only became greatest obstacle for its growth. Now people forgotten Ramajanmabhoomi politics and that issue is already over. So now BJP is looking towards a new issue which can easily make them continue in power. At the same time it has set goal to win 400 seats in coming elections. For this purpose it wants to make alliances with other parties. For this purpose it has been more concentrating in South India.

BJP has no hopes in Andhra Pradesh. But it has made alliance with Telugudesam and Janasena parties. When comes to Telangana, the behaviour of its leaders in the state pulling it towards downfall. In previous Assembly elections the hopes of BJP get damaged winning very less seats than expected. With the advent of Congress into power, BJP lost its hopes. When Congress came into power in Karnataka, if arrest of Kavita made, there were hopes of coming into power in Telangana. With these hopes Telangana BJP leaders used to pressurise the National Leadership to move its steps towards her arrest. In this background, state BJP leaders used to influence the opinion of people on arrest of Kavita, KTR, especially they very much focused their attention on liquor scam. After Assembly elections, they began to outcry that halting of Kavita arrest is the main cause for BJP not gaining power in Telangana. To cover up their failure BJP leaders had become success in bringing this issue into forefront and finally get succeeded. With this arrest they won’t get any political benefit in coming elections is an established fact.

Dismantling BRS in Telangana is really highly impossible and will remain as joke. Because having been ruled by regional parties with political enlightenment among the people, it is uphill task for BJP to step into these states. Ideological thinking, inclination towards independent existence and struggling nature to achieve their genuine goals is the characteristic nature of these people. Youth always depends on their wisdom and enlighten way of thinking. So here arrest politics won’t give fruitful result. The acts of weaken the regional parties is not acceptable to the people of Southern States. So without understanding the facts, if the National leadership takes decision on its own way blindly depending on the sayings of party workers will definitely harm the BJP existence in these states. If that party think, the act of Kavita arrest is correct to control KCR, it will leads to its own downfall. Telangana people always give preference to their self respect. If Central Government want to harm the self respect of KCR, entire Telangana society will stands in protection of their leader. Without understanding this fact BJP already put its step forward which may cause damage to it in coming Parliament elections. Politically crushing KCR is highly impossible task to any party leadership. With arresting Kavita, unnecessarily incited KCR and BJP has to face the angry of this leader.




21st ANNIVERSARY 2004-2025

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 29-05-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 54 రూ॥ 6.00







# సామాజిక యుద్ధం కవిత

## తెలంగాణ సామాజిక భవిత "కవిత"

## "కవితే"సామాజిక "సైన్యం"


## సామాజిక తెలంగాణ "కవిత"తోనే సాధ్యం

## "కవిత" రాజకీయ పార్టీ పెడితే "బహుజన ప్రభంజనం"




### "కవిత" బహుజన "సామాజిక స్వరం"


- తెలంగాణలో సామాజిక న్యాయం కోసం సవరించిన గళం
- "కవిత" ఒక సామాజిక బాధ్యత
- "కవిత" సామాజిక తెలంగాణ విజ్ఞత..
- సామాజిక బాధ్యతను నిర్వర్తించిన వారిలో అగ్రకులాల సామాజిక వేత్తలే ఎక్కువ
- అదే బాటలో ఇప్పుడు "కవిత".
- బహుజన రాజకీయం కోసం కదిలిన తెలంగాణ "కాళిక" కవిత.
- బడుగులను ఏకం చేసే యజ్ఞంలో తొలి అడుగు "కవిత".
- ఇంత కాలం బడుగులను, బడుగులే నమ్మలేదు.




▸▸సతీ సహ గమనం రద్దుకు కారణం రాజా రామ్మోహన్ రాయ్.



▸▸వితంతు వివాహాలు జరిపించినది వీరేశలింగం పంతులు.



▸▸కన్యాశుల్కం రాసింది గురజాడ.



▸▸సహపంక్తి భోజనాలు పెట్టిన పలనాటి బ్రహ్మనాయుడు.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




## భవిష్యత్తులో బడుగుల రాజ్యం కోసం "కవిత" తపన

- బడుగులను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం ఎవరూ చేయలేదు.
- సామాజిక తెలంగాణ ఆవిష్కరణ కోసం "కవిత" కదలివస్తోంది
- బడుగులంతా ఏకమైతే నవ రాజకీయం నిర్మాణమౌతుంది.
- "కవిత" కు పల్లె తెలుసు..పల్లె జీవితం తెలుసు
- "కవిత" అంటే పువ్వుకు తెలుసు.
- తెలంగాణలో వున్న ప్రకృతి ప్రతి కొమ్మకు తెలుసు
- "కవిత" పిలుపు తెలంగాణ ఉద్యమానికి తెలుసు.
- తెలంగాణ ఉద్యమ రాజకీయానికి బతుకమ్మగా తెలుసు
- "కవిత" అంటే డిల్లీ రాజకీయానికి ధీర వనితగా తెలుసు.
- మహిళా రిజర్వేషన్ కోసం "కవిత" చేసిన పోరాటం తెలుసు

హైదరాబాద్,నేటిధాత్రి:
కవిత తెలంగాణ సామాజిక యుద్ధం. నిరంతర ప్రజాసంగ్రామం. కవిత ఒక సామాజిక న్యాయం. కవిత ఒక సామాజిక ధ్యేయం. కవిత ఒకసామాజిక లక్ష్యం. కవిత తెలంగాణ సామాజిక పోరాట గుమ్మం. సామాజిక తెలంగాణ ఆలోచనలు చేసిన వారు చాలా మంది వున్నారు. అటు వైపు అడుగులు వేసిన వారు లేరు. కాని చెప్పినట్లే ప్రయాణం మొదలు పెట్టిన కవిత. మూగబోయిన బడుగుల గొంతౌతున్న కవిత. బడుగుల కోసం గొంతెత్తి నినదిస్తున్నది కవిత. బిసిలలో సామాజిక చైతన్యం రగిలించే యజ్ఞం కవిత. ఈ తరంలో సామాజిక తెలంగాణ ఆలోచన మొదలైన కవిత తోనే సామాజిక నిర్మాణం జరుగుతుందన్న నమ్మకం ఏర్పడుతోంది. సామాజిక తెలంగాణ కవితతోనే సాధ్యమౌతుందన్న భరోసా ఏర్పడుతోంది. కవిత ఒకవేళ రాజకీయ పార్టీ పెడితే బహుజన ప్రభంజనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. రాజకీయంగా ఎవరు ఎలాంటి వ్యాఖ్యలైనా చేయొచ్చు. కాని ఎమ్మెల్సీ కవిత పట్టుదల ఎలాంటిదో అందరికీ తెలుసు. కవిత మొండి ధైర్యం గురించి కూడా తెలుసు. అందుకే కవిత విషయంలో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా కుదుపుకు గురైంది. రాజకీయపార్టీ అంటే కుటుంబ సమస్య కాదు. ప్రజా సమస్య. ప్రజల కోసం ఆలోచించే సమస్య. ప్రజల వైపు నుంచి దృక్కోణం వుండాల్సిన సమస్య. అందువల్ల ఎలాగైనా కవితను రాజకీయ యవనిక మీద ప్రత్యేక గుర్తింపు రావడం కొన్ని రాజకీయ పక్షాలకు ఇష్టం వుండదు. అంతే కాదు స్వపక్షంలో కూడా అలాంటి అభిప్రాయం ఎవరికైనా వుండొచ్చు. అందుకే కవిత సూటిగా, స్పష్టంగానే కేసిఆర్ చుట్టూ దెయ్యాలున్నారని కుండబద్దలు కొట్టిచెప్పారు. కాసేపు ఆ రాజకీయం పక్కన పెడితే, కవిత ఆది నుంచి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు కోసం ఆరాటం వుండేది. అందుకే ఆమె తనదైన శైలిలో ఉద్యమ స్వరూపానికి నాంది పలికింది. ముందు తెలంగాణలో జాగృతి అనే సంస్థ ద్వారా తెలంగాణ సమజాన్ని చైతన్య పర్చేందుకు అడుగులు వేసింది. ఇప్పుడున్న తెలంగాణ రాజకీయ సమాజంలో ఇలాంటి ప్రయోగాలు చేసిన వారు మరొకరు లేరు. నేరుగా కవిత ఉద్యమంలోకి వెళ్లొచ్చు. ఉద్యమ కారిణిగానే గుర్తింపు పొందొచ్చు. కాని ఆమె తెలంగాణ నవ సమాజం గురించి ఆలోచనలు చేసింది. ఉద్యమం ఓ వైపు కేసిఆర్ చేస్తున్నప్పుడు, తాను తెలంగాణయువతకు ఎలా సాయ పడాలన్న ఆలోచన చేయడం అంటే కన్న తల్లి పిల్లల గురించి ఆలోచన చేయడం లాంటిదే అని చెప్పకతప్పదు. అలా అప్పటి యువతకు అవసరమైన ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. యువతలో ఉద్యమ చైతన్యం రగిలించడంలో కవిత ప్రదాన పాత్ర పోషించింది. అందుకే జాగృతి అనే సంస్థకు అంతటి పేరు వచ్చింది. ఒక దశలో బిఆర్‌ఎస్‌కు సమాంతరంగా జాగృతి నిర్మాణం జరిగింది. అలా చిన్న వయసులోనే కవిత తెలంగాణ సమాజ గతి కోసం, ప్రగతి కోసం ఆలోచనే కాదు, ఆచరణ కూడా చూపించింది. అందుకే అందరి మన్ననలు పొందింది. అంతే కాకుండా కవిత తెలంగాణ ఉద్యమ కాలమంతా బీద, బిక్కి, బడుగుల జీవితాలు చాల దగ్గరుండి చూశారు. పల్లె జీవితాన్ని కళ్ల నిండా చూశారు. పల్లె బాధలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. బతుకమ్మ పేరుతో ఊరూరు తిరిగినప్పుడు పల్లె వేధనలు తెలుసుకున్నారు. చిద్రమైన ఆనాటి పల్లె బతుకులు చూసి చలించిపోయారు. ఉద్యమ సమయంలోనే ఆమె సామాజిక స్పృహను కూడా తన దాతృత్వంతో చూపించారు. అప్పుడే తెలంగాణలో సామాజిక న్యాయం రాజకీయ పరంగా అందితే తప్ప అంతరాలు, అవరోధాలున్న సమాజంలో మార్పులు తీసుకురావొచ్చని ఆలోచన చేశారు. అప్పటి నుంచి సమయం కోసం ఎదురుచూస్తున్నారు. అందుకే తెలంగాణ సామాజిక భరోసా కవిత అని చాలా మంది అభిప్రాయ పడుతున్నారు. అయితే బిఆర్‌ఎస్ అధికారంలో వున్నంత కాలం కవిత ఏం చేసిందన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. ఏదీ ఏక కాలంలో పూర్తి కాదు. అన్ని సమస్యలు ఒకే సారి నెరవేరవు. ఆ సమయంలో సామాజిక తెలంగాణ కన్నా, సాగు నీటి తెలంగాణ ముఖ్యం. అన్న పూర్ణ తెలంగాణ ముఖ్యం. ఆకలిని తరిమేసే తెలంగాణ ముఖ్యం. తెలంగాణలో ఆకలి కేకలు లేకుండా చూడాల్సిన సమయం. తెలంగాణలో ఎప్పటికైనా సామాజిక తెలంగాణ సాదించొచ్చు. కాని ముందుకు తెలంగాణ నుంచి ఆకలిని తరిమేయాలి. అనారోగ్యాన్ని తరిమేయాలి. నీటి గోసలు లేకుండా చూసుకోవాలి. గుక్కెడు మంచి నీటికోసం తల్లడిల్లిన తెలంగాణ గుండెను చూసిన వారికి మాత్రమే కొన్ని విషయాలు అర్ధమౌతాయి. తెలంగాణలో మొదటి ప్రాదాన్యతగా ప్రాజెక్టుల నిర్మాణం. సాగు సంపద పెంచడం. రైతును రాజును చేయడం వంటి బృహత్తరమైన ప్రణాళికలతో కేసిఆర్ ముందుకు సాగారు. ఎందు కంటే తెలంగాణలో ఒక సామెత చెబుతారు. కడుపు నిండా తిన్న తర్వాతే కంటికి కునుకైనా, పక్కవారితో కబుర్లైనా చెప్పుకునే అవకాశం వుంటుంది. ఓ వైపు ఆకలి దహిస్తుంటే నిద్ర వస్తుందా? పక్కవారితో సంబాషణ సాగుతుందా? అది అప్పటి తెలంగాణపరిస్థితి. ఇప్పుడు తెలంగాణ పరిపుష్టికరమైన తెలంగాణ. ఆకలి తెలంగాణ పొలిమేర దాటిపోయింది. రైతు సంతోషంగా వున్నారు. విద్య, వైద్యం ఎంతో కొంత బాగానే అందుతోంది. ఇక మిగిలింది..రావాల్సింది సామాజిక చైతన్యం. సామాజిక తెలంగాణ నిర్మాణం. బడుగులకు రాజకీయ ప్రాధాన్యం. ఆ సమయం ఇప్పుడు వచ్చింది. అందుకు కవిత కంకణం కట్టుకొని భయలుదేరింది. కవితే ఒక సమాజిక సైన్యంగా తెలంగాణ సమాజాన్ని ఏకం చేస్తోంది. అందరికన్నా ముందు సామాజిక తెలంగాణకు గళమైంది. తన స్వరం పెంచింది. నిజాన్ని నిర్భయంగా చెప్పింది. సామాజిక తెలంగాణ సాధన జగాల్సిన అవసరాన్ని గుర్తించింది. సామాజిక తెలంగాణ ఆవిష్కారం జరిగితే తెలంగాణ రాష్ట్ర పరిపూర్ణమౌతుందన్నారు. ఇంతకన్నా తెలంగాణ కోసం గొప్పగా ఆలోచించేవారు ఎవరుంటారు. ఇదే సమయంలో కవిత రాజకీయ స్వార్ధం కోసం బహుజన వాదం ఎత్తుకుంటున్నారని విమర్శలు చేస్తున్నారు. అలాంటి వారి పరిస్థితి ఎలా వుంటుందంటే అమ్మ పెట్టా పెట్టదు..అడుక్క తిననివ్వదన్న సామెతను నిజం చేస్తుంటారు. బిసిలై వుండి బిసిల ఐక్యత కోసం పాకులాడరు. ప్రయత్నం చేయరు. కాని బిసిలలో చైతన్యం కోసం కవిత ప్రయత్నం చేస్తుంటే ఆమె ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు. బిసిలను ఏకం చేయడానికి బిసితే అవసరం లేదు. సామాజిక స్పృహ వున్న వారు ఎవరైనా సరే ఆ బాధ్యతను తీసుకోవచ్చు. ఇప్పుడు కవిత కూడా అదే చేస్తున్నారు. చరిత్రలో సామాజిక చైతన్యం కోసం కృషి చేసిన వారిలో ఎక్కువ మంది అగ్ర కులానికి చెందని వాళ్లే వున్నారు. సామాజిక న్యాయం కోసం వాళ్లే కృషిచేశారు. అందుకే చరిత్రలో నిలిచారు. చరిత్ర గతిని మార్చారు. స్వాతంత్ర్యానికి ముందు ఆంగ్లేయులు పాలనలో ఎంతో దుర్మార్గమైన ఆచారం వుండేది. భర్త చనిపోతే వెంటనే ఆమెను కూడా భర్తచితిపై వేసేవారు. దానికి సతీ సహగమనం అని పేరు పెట్టి, సజీవంగా వున్న మహిళను ఆ మంటల్లోనే తగలబెట్టేవారు. దాన్ని సంప్రదాయం అనేవారు. కాని అలాంటి అనాగరిక చర్యను వ్యతిరేకించింది రాజారామ్మోహన్ రాయ్. ఇంగ్లీషువారితో పోరాటం చేసి, వారిని ఒప్పించి, మెప్పించి సతీసహగమనాన్ని రద్దు చేయించారు. సామాజిక రుగ్మతను పారద్రోలాడు. ఇక చిన్న వయసులోనే పెళ్లిల్లుచేసి, భర్త చనిపోతే జీవితాంతం ఒంటరిగా మిగిలిపోతున్న మహిళల జీవితాల్లో మళ్లీ వివాహం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వీరేశలింగం పంతులుది. అందుకే ఇప్పటికీ ఏపిలో కొట్టుకొని పోయేను కొన్నికోటి లింగాలు వీరేశలింగమొకడు మిగిలెను చాలు...అని ఆ ఆంధ్ర సమాజం వేనోళ్ల పొగుడుతుందంటే కారణం వీరేశలింగం చూపిన దారి. ఆ వీరేశలింగం అగ్ర కులానికి చెందిన సామాజిక వేత్తే. అలాగే వరకట్న సమాజంలో ఆడపిల్ల నలిగిపోతుంటే, కన్యాశుల్కం వస్తే గాని ఆడ పిల్ల జీవితం బాగు పడదని ఎలుగెత్తి చాటి గురజాడ అప్పారావు కూడా ఉన్నత వర్గానికి చెందని మహానుభావుడే. ఇక మనుషుల్లో తేడాలు వుండొద్దని, చిన్నా, పెద్ద అనే తేడా వయసులో, గుణంలో తప్ప కులంలో కాదని చెప్పేందుకు పలనాటి బ్రహ్మనాయుడు చాప కూడుతో సహపంక్తి భోజనాలు పెట్టించేవారు. సమ సమాజ నిర్మాణం కోసం ఆనాడే కృషి చేశాడు. ఆయన నిమ్మ వర్గం కాదు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత, ప్రాముఖ్యత కలగాలని కోరుకోవడంలో అగ్ర కులాలు ముందుండి ప్రశ్నించడాన్ని నిరసించడం అజ్ఞానానికి,అవివేకానికి నిదర్శనమౌతుంది. ఆంగ్లేయులతో ఆనాటి రాజులెంతో మంది పోరాటం చేశారు. వాళ్లంతా తమ రాజ్యాల రక్షణ కోసం పోరాటం చేశారు. వారి పేర్లకు చరిత్రలో పెద్దగా ప్రాధాన్యత లేదు. కాని ప్రజా స్వామ్యం కోసం, ప్రజా పాలన కోసం గాంధీజీ పోరాటం చేశారు. అందుకే మహాత్ముడయ్యారు. దేశానికిస్వాతంత్ర్యం తెచ్చిపెట్టారు. ఆయనను ఆనాడు మీరెందుకు అని ఎవరూ ప్రశ్నించలేదు. ఇప్పుడు కూడా కవితను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. సామాజిక న్యాయం కోసం కవిత వేసే అడుగులు వెనక్కి పడేది లేదు. అందుకే సామాజిక న్యాయం కోసం కవితది అపర కాళిక అవతారం చూస్తారంటున్నారు.

# "కవిత"కు క్లీన్ చిట్!




## కడిగిన ముత్యంలా "కవిత"

## ఆనాడే చెప్పిన "నేటిధాత్రి"



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- ఎంతో దైర్యంగా అందరికంటే ముందే రాసిన "నేటిధాత్రి".
- కక్ష సాధింపులో భాగంగానే "కవిత" అరెస్ట్ అని కూడా దైర్యంగా రాసిన పత్రిక "నేటిధాత్రి".
- ఎప్పటికైనా కేసు నిలవదని రాసిన "నేటిధాత్రి".
- అక్రమంగా 5 నెలల పాటు కవిత" ను జైలు పాలు చేశారు.
- మూడేళ్ల పాటు"కవిత"ను రాజకీయంగా అణచివేసే కుట్రలు చేసారు.
- వ్యక్తిగతంగా "కవిత"కు అప్రతిష్ట మూటగట్టారు!
- "కవిత" రాజకీయ జీవితాన్ని చిదిమేసే కుట్రకు తెరలేపారు.
- "బీఆర్ఎస్" పార్టీ ఓటమికి కారకులయ్యారు.
- "కవిత" ను అవినీతి పరురాలుగా చిత్రీకరించారు.
- "కవిత" కు అనుకూలంగా నిజ నిజాలు రాస్తే "నేటిధాత్రి" ని దుమ్మెత్తి పోశారు.
- "నేటిధాత్రి"ని కూడా నిందల పాలు చేశారు.
- "కవిత" కు మద్దతుగా వార్తలు రాస్తే అమ్ముడు పోయిన "నేటిధాత్రి" అని కూశారు.
- సోషల్ మీడియాలో "నేటిధాత్రి" ని విపరీతంగా ట్రోల్ చేశారు.
- "కేసీఆర్" కుటుంబాన్ని నమస్తే తెలంగాణా ను మించి జోకుతున్నారని ఏద్దేవా చేశారు.
- "కవిత"పై పెట్టిన అక్రమ కేసులపై నోరు తెరవడానికి "బీఆర్ఎస్" నాయకులు కూడా ముందుకు రాలేదు.
- "నమస్తే తెలంగాణ" కూడా "నేటిధాత్రి" అంత దైర్యంగా రాయలేదు.
- మొదటినుంచి న్యాయపరమైన అనేక అంశాలతో కూడిన విశ్లేషణలు చేసింది ఒక్క "నేటిధాత్రి" మాత్రమే..
- "కవిత" మీద కేసు అన్యాయమని అక్షర పోరాటం చేసింది కూడా ఒక్క "నేటిధాత్రి" మాత్రమే.
- నిజాన్ని ఆనాడు దైర్యంగా రాసింది నేటిధాత్రి.. ఇప్పుడు గర్వంగా చెప్పగలుగుతోంది నేటిధాత్రి.
- "బీఆర్ఎస్" నాయకులే నిలబడకపోయిన.. "నేటిధాత్రి" అక్షరం కవిత"కు అండగా నిలబడింది.
- కవిత తరుపున న్యాయం కోసం అక్షర పోరాటం చేసింది.
- అన్యాయాన్ని నేటిధాత్రి అక్షరాలు నిప్పు కణాలై కొట్లాడింది.

**కాలం చాల విచిత్రమైనది. కొన్ని సార్లు క్రూరమైంది. సాఫీగా సాగుతున్న జీవితాలను సుడిగుండాలలోకి తోసేస్తుంది. మాజీ ఎంపి, ఎమ్మెల్సీ దేవనపల్లి కవిత జీవితంలో కల్లోలలం నింపింది. మూడు నాలుగేళ్లపాటు తన రాజకీయ జీవితంలో ఎదుర్కొరాన్నన్ని కష్టాలు తెచ్చిపెట్టింది. జరిగేవన్నీ మంచికని అనిపించేలా ఆఖరుకు తీర్పునిచ్చింది. ఇదంతా ఖర్మ అనుకునేలా చేసింది. సంబందం లేని నిందలను గుడి బండలు చేసి నెత్తిన వేస్తుంది. జీవితం అల్లకల్లోలం చేస్తుంది. ఏం జరుగుతుందో అర్దమయ్యే లోపే జీవితం ఆగమౌతుంది. విమర్శల జడివాన కురుస్తుంది. ఆరోపణల పిడుగులు కురిపిస్తుంది. గుండె దైర్యం చెదిరిపోయేలా చేస్తుంది. సమజాన్ని కాలమే తప్పుదోవ పట్టిస్తుంది. మళ్లీ అదే కాలమే కొత్త లోకాన్ని చూపిస్తుంది. మేలిమి బంగారం మెరవాలంటే నిప్పుల వానలో తడవాలన్నట్లు, గొప్ప గొప్పవారి జీవితాలకు ఇలాంటి అగ్ని గుండాలు ఎదురొస్తాయంటే ఇదేనేమో...**

హైదరాబాద్, నేటిధాత్రి:

ఏది ఏమైనా దేవనపల్లి కవిత జీవితంలో మళ్లీ ఆనందం నింపింది. ఆమె ఇరుకున్న కేసునుంచి కడిగిన ముత్యంలా కవిత బైటపడింది. ఇది ఆమెనే కాదు, ఆమెను అభిమానించే కోట్లాది మంది అభిమానులకు సంతోషం కలిగించింది. కవిత ఒక సామాన్యురాలు కాదు. ఆమె శక్తివంతమైన మహిళ. మహిళా లోకానికి దిక్సూచిగా నిలిచిన నాయకురాలు. నేటి పురుషాదిక్య సమాజంలో చైతన్యకాంతి కవిత. అలాంటి కవిత రాజకీయ ఎదుగుదల కొంత మందికి నచ్చలేదు. కొన్ని పార్టీలకు ఆమె రాజకీయ ప్రస్తానం అడ్డుగా మారింది. అంతే ఆమెపై లేనిపోని కుట్రలు చేశారు. కుతంత్రాలు చేశారు. ఆమె రాజకీయ జీవితాన్ని చిదిమేయాలని చూశారు. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలకు తావులేదు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ వ్యవస్థలో విలువలు లేని వారు అందలం ఎక్కాలనుకున్నప్పుడు కవిత లాంటి నాయకులు అడ్డు అనుకున్నప్పుడు ఇలాంటి అడ్డకుంటు సృష్టిస్తుంటారు. అలాంటి కుట్రలకు బలైంది కవిత. ఎంతో ఉన్నత రాజకీయ భవిష్యత్తు వున్న ఆమెను రాజకీయాలకే మొత్తంగా దూరం చేయాలనుకున్నారు. అందుకు వ్యక్తులే కాదు, వ్యవస్థలు కూడా పనిచేశాయి. దాంతో ఆమె రాజకీయ జీవితం మరసబారుతుందనుకున్నారు. కాలం కొన్ని సార్లు వక్ర చూపు చూసినా, మళ్లీ తేరుకునే సమయం కూడా ఇస్తుంది. ఇప్పుడు కూడా అదే జరిగింది. అయితే ఆమె అనుభవించిన ఆ కాలాన్ని ఎవరు తిరిగి తెచ్చి ఇవ్వగలరు? ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను హరించి, ఆమెను జైలుకు పంపిక వారికి కూడా ఆనాడే తెలుసు. కాని కవిత రాజకీయం ఏకంగా ఒక పార్టీకే అడ్డంకిగా మాతుందని భయపడిందంటే కవిత నాయకత్వ పటిమ ఎంత బలమైందో అర్ధం చేసుకోవచ్చు. కుట్రలు, కుతంత్రాలు చేసి ఆమెను రాజకీయంగా పాతాలానికి తొక్కేయాలనుకున్నా, ఆమె ప్రతిష్ట ఇప్పుడు ఎవరెస్టు శిఖరమంతా ఎదిగింది. ఆమె ఎదుర్కొన్న కేసులో పస లేదని సాక్ష్యాత్తు న్యాయ స్థానం తీర్పునిచ్చింది. ఆమెకు స్వేచ్ఛను న్యాయ స్ధానం ప్రసాదించింది. కవిత ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఎదిగిన నాయకురాలు కాదు. స్వయం ప్రతిపత్తితో ఆమె నాయకురాలిగా ఎదిగింది. ఆమె నాయకురాలు కాకముందు ప్రజా సేవకురాలు. సామాజిక సేవకురాలు. తెలంగాణ ఉద్యమ కారురాలు. మలి దశ ఉద్యమానికి బతుకమ్మతో ఊపిరి పోసిన నాయకురాలు. అలాంటి నాయకురాలు మీద నిందలు వేశారు. ఆమె రాజకీయ జీవితంలో నిప్పులు పోశారు. కాని ఆ నిప్పులు, ఆ నిందలు ఆమెను ఏమీ చేయలేకపోయాయి. అమాస్య వచ్చినంత మాత్రాన చంద్రుడు పూర్తిగా కనపండాపోరు. ఈ మూడు నాలుగు సంవత్సరాలు ఆమె అమావాస్య చీకట్లను అనుభించినా, రేపటి పౌర్ణమి జీవితమంతా వెలుగుతుందని చెప్పడంలో సందేహం లేదు. ఇక ఆమె రాజకీయ జీవితాన్ని ఆపే శక్తి ఆ బ్రహ్మ దేవుడికి కూడా వుండకపోవచ్చు. ఒక శివంగిలాగా ఆమె ముందుకు దూకేందుకు మార్గం సుగమమైంది. ఇంత కాలం ఆమె ఏది చెప్పినా ఆ కేసు మరకలను చూపిస్తూ ఎద్దేవా చేసేవారు. ఇప్పుడు ఆమె మాటకు ఎదురులేని రోజులు వచ్చాయి. ఆమె రాజకీయానికి తిరుగులేని రోజులు రానున్నాయి. అయితే ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. కవితపై కేసు నమోదు చేసిన సమయంలోనే నేటిధాత్రి చూపిన దైర్యం ఆనాడు బిఆర్ఎస్ పార్టీ కూడా చూపలేదు. ఆ పార్టీకి చెందిన మీడియా కూడా చెప్పలేదు. కవితను ఆరెస్టు చేయడానికి వచ్చిన రోజునే ఆమె కవిత కడిగిన ముత్యమని రాసిని ఏకైక దిన పత్రిక నేటిధాత్రి. ఆ రోజు అన్ని పేపర్లు ఆమెపై నిందలు వేస్తూ వార్తలు రాశాయి. కాని దేశంలోనే కవిత కడిగిన ముత్యంలా వస్తుందని రాసింది నేటిధాత్రి అంటే ఏమిటో నిరూపించుకున్నది. ఇప్పుడు అదే నిజమైంది. సమాజంలో కవిత కేసును తప్పు పడుతూ, ఎప్పటికైనా ఆ కేసు నిలవదని చెప్పిన మొదటి పత్రిక నేటిధాత్రి. అంతే కాదు ఆనాడు డిల్లీ ప్రభుత్వం తీసుకున్నది కేవలం పాలసీ మాత్రమే అని, దానితో కవితకు ఎలా సంబంధం వుంటుందని కూడా ప్రశ్నించింది నేటిధాత్రి. ప్రభుత్వ స్కీమ్ మాత్రమే అని స్కామ్‌కు ఆస్కారమే లేదని వివరాలతో పాటు చెప్పిన ఏకైక పత్రిక నేటిధాత్రి. అప్పటి వరకు పెద్ద పెద్ద మీడియా సంస్దలు కూడా కవిత అరెస్టు అని రాశాయి. ప్రచారంలో వున్న అబద్దాలను రాసి కవితను బద్నాం చేశాయి. అసలు ఆ కేసు పూర్వాపరాలు కూడా తెలుసుకోకుండా కవిత మీద పుంఖాను పుంఖాలుగా వార్తలు రాసి వడ్డించాయి. అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు అసలు ఆ కేసును ఎక్కడికో తీసుకెళ్లేందుకు తెలుగు మీడియా తహతహలాడింది. కాని అసలు కేసే కాదు, ఆ కేసు కోర్టులో నిలబడదు. అని అనేక న్యాయపరమైన అంశాలను ప్రస్తావిస్తూ కథనాలు రాసిన ఏకైక పత్రిక నేటిధాత్రి. అయితే ఆ సమయంలో తెలుగు మీడియా అంత ఒక వైపు, నేటిదాత్రి ఒక్కటే నిజం వైపు నిలబడి అక్షరాలు రాసింది. ఇప్పుడు అదే నూరుపైసల నిజమైంది. కవితకు కోర్టు ఊరట కల్పించింది. అసలు కేసే లేదని నేటిదాత్రి ఊహించినట్లే తీర్పు కూడా వచ్చింది. అయితే ఆ సమయంలో నమస్తే తెలంగాణ పత్రిక కూడా నిజాలు రాసే ధైర్యం చేయలేదు. కవిత మీద అక్రమ కేసు అని రాసేందుకు కూడా ధైర్యం చేయలేదు. కవిత మీద కక్షతోపెట్టిన కేసులపై నేటిధాత్రి వరసగా కేసులో నిజా నిజా నిజాల పేరుతో అనేక కథనాలు రాసింది. ఆ కథనాలపై స్పందనలు తెలియజేసేందుకు కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు రాలేదు. నేటిధాత్రి కేసు విషయాలు వివరంగా తెలిపి స్పందించమంటే కూడా మహిళా నాయకులు కూడా ముఖం చాటేశారు. ఆ సమయంలో ఆమెకు అండగా నిలవాల్సిన బిఆర్ఎస్ మహిళా నాయకులు కూడా ముందుకు రాలేదు. అదే సమయంలో నేటిధాత్రిని నిందించేందుకు కూడా కొంత మంది పనిగట్టుకు ప్రయత్నం చేశారు. నేటిధాత్రిని కూడా నిందల పాటు చేయాలని చాల మంది చూశారు. కవితకు మద్దతుగా వార్తలు రాస్తే నేటిధాత్రిని అమ్ముడుపోయిందని కూడా ఆ సమయంలో ఆరోపణలు గుప్పించారు. ఆ రోజుల్లో నేటిధాత్రిని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారు. నేటిదాత్రి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారు. నమస్తే తెలంగాణ కన్నా ఎక్కువగా కవితను జోకుతున్నారని ఎద్దేవా చేశారు. కవిత మీద కేసుపై వ్యవస్థలోపాలను ఎత్తిచూపి అక్షర పోరాటం చేసింది కూడా ఒక్క నేటిధాత్రి మాత్రమే. ఆ నిజాలను ఆనాడు ధైర్యంగా రాసింది. నేడు గర్వంగా నేటిదాత్రి ఆ నిజాలను మళ్లీ చెప్పగలుగుతోంది. నేటిధాత్రి నిబద్దత ఎంత గొప్పదో సమాజానికి కూడా అర్దమైంది. ఏది ఏమైనా జీవితంలో చీకటి వెలుగులు వున్నట్లే రాజకీయాలలో కూడా వుంటాయి. కాకపోతే కొంత మంది నాయకులపై కాలం పట్టే పగ కూడా తోడౌతుంది. అది తేలిపోయింది. మళ్లీ కవిత రాజకీయం జీవితం నిండు పౌర్ణమి వెలుగులు నిరంతరం వుండే రోజులు వచ్చాయి. అందుకు కవితకు నేటిధాత్రి అభినందనలు. కొత్త రాజకీయ పార్టీ ద్వారా కవిత రూపంలో గొప్ప నాయకత్వం తెలంగాణ ప్రజలకు అందాలని కోరుకుందాం.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999